మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శుక్రవారం - 18 - ఏప్రిల్ - 2025 : పేజీలు 12

## అనంతపురం - బెంగళూరు రైలుకు భారత రైల్వే శాఖ ఆమోదం



- నెరవేరిన అనంతపురం ప్రజల చిరకాల కోరిక
- అనంతపురం రైల్వే స్టేషన్ నుండి బయలుదేరే మొదటి రైలు
- శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం- బెంగళూరు వరకూ రైలును పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ
- రైల్వే శాఖకు, రైల్వే అధికారులకు, కేంద్ర సహాయ మంత్రికి ధన్యవాదాలు
- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

మిగతా 2లో

## వరల్డ్ ఎకనామిక్ ఫోరం నుండి యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

అభినందనలు తెలిపిన అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం. ఏప్రిల్ 17 మనం బ్యూరో :** వరల్డ్ ఎకనమిక్ ఫోరం నుండి యంగ్ గ్లోబల్ లీడర్ 2025 గా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజవరపు రాంమోహన్ నాయుడు ఎంపిక అయ్యారు. విషయం తెలియగానే అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆయనను కలసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.తెలుగు వ్యక్తిగా ఆయనకు వచ్చిన ఈ అంతర్జాతీయ గుర్తింపు మన రాష్ట్రానికి మాత్రమే కాదు, దేశానికి కూడా గర్వకారణమని ఎంపీ అంబికాలక్ష్మీనారాయణపేర్కొన్నారు. శ్రమ, సమర్ధత, విజన్ కలిగిన యువ నాయకుడిగా రామ్ మోహన్ నాయుడు ఇంకా ఎన్నోఉన్నతశిఖరాలను అధిరోహిం చాలని కోరుకుంటున్నామనిఎంపీ పేర్కొన్నారు.

# తాగునీరు, వైద్యం, విద్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- ✦ నియోజకవర్గానికి 2 నుంచి 3 కోట్ల రూపాయల పనులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలి
- ✦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- ✦ నియోజకవర్గానికి 3 కోట్ల రూపాయల పనులను మంజూరు చేయాలి : ప్రభుత్వ విప్ ,రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు
- ✦ ప్రజాప్రతినిధుల ద్వారా పనుల ప్రతిపాదనలు తీసుకోవాలి : హిందూపురం ఎంపీ పార్థసారథి



*జిల్లా మినరల్ ఫండ్ కింద తాగునీరు, వైద్యం, విద్య పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సాయంత్రం ప్రధానమంత్రి ఖనిజ్ క్షేత్ర కళ్యాణ యోజన (పిఎంకెకెకెవై) కింద నిర్వహించిన డిస్ట్రిక్ మినరల్ ఫండ్ గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, హిందూపురం ఎంపీ పార్థసారథి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, పాల్గొన్నారు.*



**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 17 మనం న్యూస్ :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిక్ మినరల్ ఫండ్ కింద 30 శాతం రాయల్టీ పన్నుకు సంబంధించి 2016 ఏప్రిల్ 1వతేదీ నుంచి మార్చి 2025 వరకు 115.34 కోట్ల రూపాయలు రావడం జరిగిందని, అందులో ఇప్పటివరకు 61.62 కోట్ల రూపాయలను 1,473 పనులకుగాను మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరైన రూ.61.62 కోట్లలో 632 పనులను 25.40 కోట్ల రూపాయలతో పూర్తి చేయడం జరగగా, కోవిడ్ – 19కు సంబంధించిన పనులకు 8.02 కోట్లు, ప్రభుత్వం ద్వారా ఏపీఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించి 5.69 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, మొత్తం మంజూరైన నిధుల్లో ఇప్పటివరకు 39.11 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మిగిలిన 76.23 కోట్ల రూపాయల నిధుల్లో ఇప్పటికే మంజూరైన 403 పనులకు సంబంధించి 23.57 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, 2025 మార్చి 31 నాటికి 52.66 కోట్ల రూపాయలు నిధులు నూతన పనులకు అందుబాటులో ఉన్నాయ న్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలోని నియో జకవర్గానికి 2 నుంచి 3 కోట్ల రూపాయల పనులు మంజూరు చేసేందుకు కమిటీ ప్రతిపాదన జరిగిందన్నారు. డిస్ట్రిక్ మినరల్ ఫండ్ కింద తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, అనంతరం వైద్య ఆరోగ్యం, విద్య పరిధిలో చేపట్టే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లాలో నియోజకవర్గాల వారీగా క్వారీ, మైనింగ్ లీజులకు సంబంధించి మొత్తం 260 లీజులు ఉండగా, అందులో 168 లీజులు పనిచేస్తుండగా, మిగిలిన 92 పనిచేయని లీజులను సంబంధిత క్వారీ మైనింగ్ యాజమానులతో సమావేశాలు నిర్వహించిలీజులుపనిచేసేలాచూసి ప్రభుత్వానికి పన్ను ఆదాయం సమ కూరేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఇప్పటికేమంజూరైన403 పనులకు సంబంధించి సంబం ధించి సంబంధిత ఏజెన్సీలతో మాట్లాడి పనులు చేపట్టడంపై సమీక్ష నిర్వహించాలని పీఆర్ ఎస్ఈని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చేపట్ట బోయే పనులకు సంబంధించి ప్రజాప్రతినిధులు సూచించిన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇచ్చిన

మిగతా 2లో

# మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాదే కూటమి ప్రభుత్వ లక్ష్యం



○ మహిళలకు లక్ష కుట్టు మిషన్లు పంపిణీ చేస్తాం ○ మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి ○ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు సవిత తెలిపారు. పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల నందు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రికి కుటుంబ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సభలో మంత్రి మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో టైలరింగ్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆర్థికంగా వెనుకబడిన బీసీల మహిళలందరికీ ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇచ్చి మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తామన్నారు.

**పెనుకొండ ఏప్రిల్ 17 మనంన్యూస్ :** పెనుకొండ మండల వ్యాప్తంగా 7 కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, 90 రోజులపాటు శిక్షణ ఇస్తున్నామని ,శిక్షణ అనంతరం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తామనిఆమె తెలిపారు.ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి అందిస్తున్నామన్నారు. దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నమని, ఉచిత ఇసుకను అందజేస్తున్నామని , పాఠశాలలు తెరిచే సమయానికి తల్లికి ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి 15 వేలు రూపాయలు చొప్పున అందించేలా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నామని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ. 20 వేలు అందిస్తామని తెలిపారు..గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్రంలో పరిపాలనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిన పెడుతూ ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.స్వచ్ఛాంధ్ర లో భాగంగ చేనేత టైలర్ దగ్గర మిగిలిన క్లాత్ ముక్కలను ఉపయోగించి సంచుల తయారీ దిశగా

మిగతా 2లో



## మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రభుత్వం దీనికి సంబంధించిన వస్తు సామాగ్రిలను, యంత్రాలను కొనుగోలులో రాయితీ అందచేస్తుందని తెలిపారు. మహిళలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ పొందిన మహిళలకు గార్మెంట్లో అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు మీ కాళ్ళ మీద మీరు నిలబడాలని పిలుపునిచ్చారు, పట్టణంలో పైలెట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడు తున్నట్లు తెలిపారు, మున్సిపాలిటీ క్లీన్ అండ్ గ్రీన్ గా తయారు చేయాలన్నారు నియోజకవర్గంలో నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు, మున్సిపాలిటీ అమృత-2 పథకం కింద ఇంటింటికి త్రాగునీటి కుళాయిల ద్వారా స్వచ్ఛమైన నీరు అం దించడానికి చర్యలు చేపడతామని తెలిపారు. సెంట్రల్ లైటింగ్ ఏ ర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్, పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్, మండల కన్వీనర్ సిద్దయ్య,తివేంద్ర సోమశేఖర్ సంబంధిత ప్రభుత్వశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నేటి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూతరాజు

**అగళి,ఏప్రిల్ 17 మనంన్యూస్** : నేడు నియోజకవర్గంలో మంత్రుల పర్యటనలోపలుఅభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్స వాలలో భాగంగా మండల పరిధిలోని ఇనగలూరు గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన 33 /11 కె.వి విద్యుత్ ఉప కేంద్రం ప్రారంభించనున్నారు. మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల ఆధ్వర్యంలో జరగనున్న ఈ ప్రారంభోత్సవం కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఇంచార్జ్ రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ వెల్ఫేర్,చేనేతజౌళిశాఖమంత్రి సవితమ్మ, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి విచ్చేయుచున్నారు. కావున ఈ కార్యక్రమానికి మండలం లోని కూటమి నాయకులు,కార్యకర్తలు, అధికారులు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనికార్యక్రమాన్నివిజయవంతం చేయాలని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూతరాజు కోరారు. విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం నేడు (శుక్రవారం) మధ్యాహ్నం 1-00 నుండి 2-00 గంటలకు కార్యక్రమం ఉంటుందన్నారు.

## అందరి సహకారంతో స్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాం

### ఆలయ కార్యనిర్వహణ అధికారి వెండిదండి శ్రీనివాస్ రెడ్డి

**కదిరి ఏప్రిల్ 17మనం న్యూస్**: శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో విజయవంతంగా బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణ అధికారి వెండిదండి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కార్య నిర్వహణ అధికారి కార్యాలయంలోగురువారం సాయంత్రం నిర్వహించిన పత్రికావిలేకరులసమావేశంలోఆయన మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో అన్ని శాఖల అధికారులు పాత్రికేయులు అందించిన సహకారం అమోఘమని అందరూఅందించినసహకారంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు విజయవం తంగానిర్వహించామనిఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇక్కడ ఉన్న చాలామంది వివిధ రాజకీయ పార్టీల నాయకులు. అధికారులు. పాత్రికేయులు. స్థానికప్రజలుఅనేక బ్రహ్మోత్సవాలను చూసిన, పనిచేసిన అపారమైన అనుభవం ఉందన్నారు. వారి గత అనుభవా లను దృష్టిలో ఉంచుకుని, బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహిం చేందుకు కృషి చేశారన్నారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేం దుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ పండితులు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం శు క్రవారంసాయంత్రంఏడుగంటలకుఆలయఆవరణంలోఉంటుందని తప్పకు ండా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# తాగునీరు, వైద్యం, విద్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రతిపాదనలలో తాగునీటి పనులకు నిధులు మంజూరు చేయాలన్నారు. డిస్ట్రిక్ మినరల్ ఫండ్ గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్ నిర్వహించి సూచనలు, సలహాలు తెలియజేసిన ప్రజాప్రతినిధులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. డిస్ట్రిక్ మినరల్ ఫండ్ గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్ ని ప్రతి 6 నెలలకొకసారి నిర్వహించాలన్నారు.

**నియోజకవర్గానికి 3 కోట్ల రూపాయల పనులను మంజూరు చేయాలి : ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ డిస్ట్రిక్ మినరల్ ఫండ్ కింద తాగునీటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో ఉన్నత పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేశారని, కానీ అవి పనిచేయడం లేదని, వాటి మరమ్మతులను చేసేలా చూడాలని, కొత్త ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. క్రషర్, మైనింగ్ సంబంధిత ప్రభావిత ప్రాంతాలలో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులను చేపట్టాలని, ప్రభావిత గ్రామాల్లో వచ్చిన ప్రతిపాదనలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇప్పటికే మంజూరై మొదలుకాని పనులు, జరుగుతున్న పనులకు సంబంధించిన జాబితాను ప్రజాప్రతినిధులకు అందజేయాలన్నారు. నియోజకవర్గానికి 3 కోట్ల రూపాయల పనులను మంజూరు చేయాలని కోరారు.

**ప్రజాప్రతినిధుల ద్వారా పనుల ప్రతిపాదనలు తీసుకోవాలి : హిందూపురం ఎంపీ పార్థసారథి**

హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ డిస్ట్రిక్ మినరల్ ఫండ్ కింద ఆయా శాఖల ద్వారా కాకుండా స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా పనుల ప్రతిపాదనలు తీసుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న నిధుల మేరకు 50 కోట్ల రూపాయల నిధులకు మంజూరు ఇవ్వాలన్నారు. కేంద్రానికి, రాష్ట్రాలకు, జిల్లాలకు, నియోజకవర్గానికి ఎంత శాతం నిధులు కేటాయిస్తున్నారో తెలపాలన్నారు.

**అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ డిస్ట్రిక్ మినరల్ ఫండ్ అందుబాటులో ఉన్న నిధులు, పనులకు సంబంధించి అధికారులు సమాచారం అందించాలన్నారు. మినరల్ ఫండ్ కింద ఏ ఏ పనులు చేపట్టవచ్చు అనేది తెలపాలన్నారు. అర్బన్ నియోజకవర్గంలో నాలుగు పంచాయతీలు ఉన్నాయని, వాటిలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలన్నారు. నగరంలో బీసీ హాస్టల్, పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు.

**ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావిత ప్రాంతాలలో అవసరమైన పనులను చేపట్టాలి : తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి**

తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ క్రషర్, మైనింగ్ జరుగుతున్న ప్రాంతాల్లో ప్రత్యక్షంగా ప్రభావితమైన గ్రామాలు, పరోక్షంగా ప్రభావిత ప్రాంతాలలో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. డిస్ట్రిక్ మినరల్ ఫండ్ కింద వసూలు అవుతున్న రాయల్టీ పన్నులో 50 శాతం నిధులు తాడిపత్రి, రాయదుర్గం నియోజకవర్గాలకు కేటాయించాలన్నారు. మొత్తం పన్నులో అధిక శాతం తాడిపత్రి, రాయదుర్గం నియోజకవర్గాల నుంచి వసూలు అవుతుందని, మాకు అధిక నిధులు ఇవ్వాలన్నారు. డిస్ట్రిక్ మినరల్ ఫండ్ గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్ నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

**అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి : కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు కేటాయించాలన్నారు. మా నియోజకవర్గంలో ఎస్సీలు ఎక్కువగా ఉన్నారని, వారికి కమ్యూనిటీ హాల్ లేదని, అందుకు అవసరమైన స్థలం అందుబాటులో ఉందని, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, తాడిపత్రి ఏడి ఓబుల్ రెడ్డి, మైన్స్ ఏజి ఆదినారాయణ, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జెడ్పి సీఈఓ రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథ్ రెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, డిఈఓ ప్రసాద్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం - బెంగళూరు రైలుకు భారత రైల్వే శాఖ ఆమోదం

**అనంతపురం, ఏప్రిల్ 17 మనం బ్యూరో** : అనంతపురం జిల్లా సామాన్య ప్రజల చిర కాల కోరికకు భారత రైల్వే శాఖ స్పందించింది. శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం నుంచి బెంగళూరుకు నడుస్తున్న మెము రైలును అనంతపురం వరకు పొడిగిస్తూ కేంద్ర రైల్వే బోర్డు ఈ నెల 15 న అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సుస్థిర నిర్ణయం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నిరంతర కృషి, పట్టుదల, నిబద్ధతతో సాధ్యమైంది. ప్రజల ప్రయాణఅవసరాలను దృష్టిలో ఉంచుకొని పార్లమెంట్ సమావేశాల్లో డిమాండ్ చేసి అనేకసార్లు దక్షిణ మధ్య రైల్వే, దక్షిణ పశ్చిమ రైల్వే జనరల్ మేనేజర్లను కలిసి, పుట్టపర్తి - బెంగళూరు రైలును అనంతపురం వరకు పొడిగిం చాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ విషయాన్ని పరిష్కరించేందుకు కేంద్ర రైల్వే శాఖ సహాయమంత్రి వీరన్న సోమన్నని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వ్యక్తిగతంగా కలుసుకొని,పుట్టపర్తి-బెంగుళూరురైలునుఅనంతపురం వరుకు పొడిగించాలని కోరారు. వారి సహకారంతో, రెండు రైల్వే జోన్‌లను ఒప్పించి, ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నఅనంతపురం ప్రజలకు రైలు సౌకర్యాన్ని పూర్తిగా అందజేయ గలిగారు. ఈ పొడిగింపు వల్ల ఇకపై అనంతపురం నుంచి బెంగళూరుకు ఇక సులభంగా ప్రయాణించవచ్చు. సామాన్య ప్రయాణికులే కాకుండా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలకు ఈ సౌకర్యం ఎంతో ఉపశమనం కలిగించనుంది. ఇప్పటివరకుఉన్నస్టాపేజ్ తో పాటు సోమేశ్వర, విధురాస్వర్థం, కొత్త చెరువు, బసంపల్లె, చిగిచెర్ల, జంగాలపల్లె, ప్రసన్నాయనపల్లి స్టేషన్ల లో కూడా ఈ రైలు స్టాపింగ్ సదుపాయాన్ని కల్పిస్తూ ఈ పొడిగింపు ప్రయాణ మార్గంలో కలపబడ్డాయి. ఈ రైలు పొడిగింపు అనంతపురం జిల్లాకు ఆర్థిక, సామాజిక ప్రగతికి ఊతమిచ్చే నిర్ణయం కావడమే కాక రవాణా అభివృద్ధిలో ఒకమైలురాయిగా నిలవనుంది. ఈ సందర్భంగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణమాట్లాడుతూభారత ప్రభుత్వ రైల్వే శాఖకు, రైల్వే అధికారులకు, కేంద్ర సహాయ మంత్రికి ధన్యవాదాలు తెలియజేసారు. అతి త్వరలోనే కేంద్ర రైల్వే మంత్రి చేతుల మీదుగా ఈ సేవ త్వరలోనే అమలులోకి రానుందన్నారు. ఈరైలుఅనంతపురం స్టేషన్ నుండి మధ్యాహ్నం 2.10 గంటలకు బయలుదేరి సాయంత్రం 7 గంటలకు బెంగళూరు స్టేషన్ కు చేరుకుంటుంది.

# ప్రజలభాగస్వామ్యంతో శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం

### - డిఎస్‌పి కెవి మహేష్

**హిందూపురం ఏప్రిల్ 17 (మనం న్యూస్)** : పట్టణగ్రామీణప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే తప్పనిసరిగా ప్రజల సహకారంఎంతో అవసరమని ప్రధానంగాప్రజల భాగస్వామ్యంతోనే శాంతిభద్రతలు పరిరక్షించడానికి అవకాశం ఉందని హిందూపురం డి.ఎస్.పి కె వి మహేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి గ్రామంలో బుధవారం రాత్రి పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం ఏర్పాటు చేశారు. రూరల్ సీఐ జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీసు పల్లెనిద్ర కార్యక్రమంలో ఎస్సై మునీర్ అహ్మద్. గ్రామస్తులు. ప్రధానంగా మహిళలు విరివిగా పాల్గొన్న కార్యక్రమంలో డి.ఎస్.పి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తమ పనులు తాము





చేసుకుంటూ తమ పిల్లలను బాగా విద్యావంతులను చేస్తూ సజావుగా సంసార జీవనం సాగిస్తూ ప్రశాంతంగా ఉండాలని కోరారు. గ్రామంలో ఎలాంటి వర్గ విభేదాలు లేకుండా కుల మతాలకు అతీతంగా ఐకమత్యంగా ఉండాలని డీఎస్పీ తెలిపారు. ప్రధానంగా మట్కా .పేకాట. ఆన్లైన్ బెట్టింగులు. సైబర్ నేరగాళ్లు .దొంగతనాలు తదితర జూదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అలాంటివాటిపట్లఎప్పటికప్పుడుపోలీసులదృష్టికితీసుకురావాలని సూచించారు. సోషల్ మీడియాలో రాతపూర్వకంగా గాని. వీడియో ద్వారా గాని ఏ వ్యక్తిని. ఏ మతాన్ని ఏ కులాన్ని హింసించిన. అవహేళన చేసిన. అవమానపరిచిన అలాంటి వాటి పట్ల తక్షణం పోలీసుల దృష్టికి తీసుకురావాలని తద్వారా తక్షణం పోలీసులు శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు గ్రామంలోనే నిద్రించి గ్రామీణ ప్రాంతాల జీవనస్థితిగతుల గూర్చి తెలుసుకున్నారు.

# శిల్పారామంలో కొత్త హంగులకు శ్రీకారం

■ ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో పర్యాటకుల కోసం ప్రత్యేక సౌకర్యాలు ■ నూతనంగా బ్యాటరీ కార్ ప్రారంభించిన ఎమ్మెల్యే

■ బ్యాటరీ కార్‌లో శిల్పరామం మొత్తం చుట్టేసిన ఎమ్మెల్యే ■ ఫెడల్ బోటింగ్, మినరల్ వాటర్ ప్లాంట్, టాయిలెట్స్, కొత్త బోరుకు ఆదేశాలు



**అనంతపురం సిటీ ప్రతినిధి ఏప్రిల్ 17 మనంన్యూస్ :** అనంతపురం నగర శివారులోని శిల్పారామంలో కొత్త హంగులు సంతరించుకుంటున్నాయి. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో పర్యాట కులను ఆకర్శించే కార్యక్రమాలు చేపడుతున్నారు. తాజాగా శిల్పారామంలో బ్యాటరీ కార్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. టీడీపీ నాయకులు, పర్యాటక శాఖ అధికారులతో కలిసి బ్యాటరీ కార్ ను ప్రారంభించిన అనంతరం ఆయన అందులో ప్రయాణిస్తూ.. పార్కు మొత్తం తిరిగారు. శిల్పారామం మొత్తం చూసేందుకు ప్రజల సౌకర్యవంతంగా ఉండేలా, చిన్న పిల్లలకు వినోదం కోసం, అలాగే మ్యారేజ్ ఫోటోషూట్ కు వచ్చే వారికి ఈ బ్యాటరీ కారు ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా శిల్పారామంలో ఉన్న సమస్యల్ని ఎమ్మెల్యే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మత్తు, కొత్త బోర్ ను ఏర్పాటు చేయడానికి ఆదేశాలిచ్చారు. అలాగే కొత్త టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి, శిల్పారామం పార్క్ లో మరిన్ని అభివృద్ధి పనులకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. శిల్పారా మంలో నెల వ్యవధిలో పెడల్ బోటింగ్ యాక్టివిటీ ప్రారంభించాలని ఆదేశించారు. పర్యాట కులకు





ఆకర్షించే విధంగా ఇక్కడ ఏర్పాట్లు ఉండాలన్నారు. ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్కరికి ఆహ్లాదాన్ని, ఒ?క ప్రత్యేక అనుభూతి ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. శిల్పారామం ఏవో శివ ప్రసాద్, స్థానిక టిడిపి నాయకులు డాక్టర్ హరిప్రసాద్, సాదిక్, దాదాపీర్, బాబు, ధనమూర్తి, లింగమయ్య, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, టిడిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి, నెట్టెం బాలకృష్ణ, మహిళ నాయకురాలు వడ్డే భవాని, శోభ, రమీజా, మంజుల తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ



**గోరంట్ల, ఏప్రిల్ 17 మనంన్యూస్ :** గోరంట్ల మండలంలో ఐసీడీఎస్ పీడీ తోటశ్రీదేవిగురువారంపర్యటించారు.ఐసీడీఎస్‌సూపర్‌వైజర్‌రజిత కొండ సానితో కలసి ఆమె రాజీవ్ కాలనీ సహా పలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు.రికార్డులనుపరిశీలించారు.అంగన్వాడీకేంద్రాలపరిసరాలను ప్రత్యక్షం గా చూశారు.గర్భిణులు,బాలింతలు,చిన్నారులకుఅందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.సూపర్‌వైజర్‌రజిత,అంగన్వాడీవర్కర్లను అభినందించారు.

## మానసిక, దివ్యాంగునికి ట్రై సైకిల్స్ పంపిణీ



**కొత్తచెరువు ఏప్రిల్ 17 మనంన్యూస్ :** కొత్తచెరువు మండల పరిధిలోని తలమర్ల గ్రామానికి చెందిన మానసిక దివ్యాంగునికి ట్రే సైకిల్ ను అందజేశారు. పుట్టపర్తికి చెందినఖిద్మత్ ఎ ఖల్క్ చారిటబుల్‌ట్రస్ట్ సభ్యులు షామీర్ ఆధ్వర్యంలోతలమర్లలో నిరుపేద కుటుంబానికి చెందిన సుదర్శన్‌కి 28సంవత్సరాలుపుట్టినప్పటినుంచిమానసిక,నడవలేనినిక్సాహసితిలో ఉన్నాడు ఎక్కడైనా బయటికి తీసుకుని వెళ్లాలంటే చిన్నపిల్లల్లాగా ఎత్తుకొని వెళ్ళా వెళ్లాల్సి వస్తుంది. అందుకోసం వాళ్ళ కుటుంబ సభ్యులు ఒక ట్రై సైకిల్ కావా లనిమాసంస్థసభ్యులైనషామీర్కుతెలియజేయడంతోతక్షణమే స్పందించి, అన్న పూర్ణేశ్వరమ్మకొత్తచెరువువరలక్ష్మిజ్ఞాపకార్థంతోమాకమిటీసభ్యులు షాకీర్,అలీ, కుంటిమద్దిరామంజి,గోపి చేతుల మీదుగా ట్రై సైకిల్ అందించడం జరిగింది.

## వైద్యం కోసం వైద్యాధికారులు ఆర్థిక సాయం



**రాప్తాడు, ఏప్రిల్ 17,మనం న్యూస్:** రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు చిన్మయి నగర్ ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న వీరమ్మకు వైద్యం కోసం రూ. 26, 500 నగదు ఆర్థిక సాయం అందించారు. వైద్య అధికారి శివకృష్ణ మాట్లాడుతూ ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న వీరమ్మ కుమార్తె అనారోగ్యానికి గురై అయిందన్నారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటుంది. వైద్యం కోసం తమ వంతు వైద్య అధికారులు, కార్యాలయ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఆర్థిక సాయం అందించారన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు 23 వేతన సవరణ చేయాలి

**బెలుగుప్ప మార్చి 17 మనంన్యూస్:** మండలంలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల గురువారం నిరసన వ్యక్తం చేశారు. మీ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా తమకు కూడా 23 శాతం సవరణ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఆరోగ్య కేంద్రం అద్దె ఎలక్ట్రిసిటీ బిల్లులు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రతినెల రావలసినప్రోత్సహాకాలుఇవ్వడంలేదని వారు తెలిపారు. దాని ఫలితంగా తమ కుటుంబాలుఆర్థికంగాచాలా ఇబ్బందులకు గురవుతున్నారనీ వారు తెలిపారు. న్యాయమైనతమ కోర్కెలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.



# దళితుల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

■ దళితులపై వైసీపీది కపట నాటకం మాత్రమే ■ రాప్తాడు నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ నాయకుల ప్రకటన

■ ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదంపై హర్షం ■ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

**అనంతపురం, ఏప్రిల్ 17, మనంన్యూస్ :** దళితుల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నది మరోసారి నిరూపితమైందని రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు అన్నారు. అనంతపురంలోని పరిటాల సునీతమ్మ గారి కార్యాలయంలో వారు ఇవాళ మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదంపై హర్షం వ్యక్తం చేశారు. దళితులు ఎన్నో ఏళ్లుగా కన్న కల సాకరమవు తోందన్నారు. దీని కోసం గత 30ఏళ్లుగా పోరాడుతూనే ఉన్నామన్నారు. 2000వ సంవ త్సరంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చేశారని గుర్తు చేశారు. అయితే కొందరు వ్యక్తులు సుప్రీంకోర్టుకు వెళ్లడం వల్ల అది ఆచరణ సాధ్యం కాలేదన్నారు. కానీ ఈరోజు 24 ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలోనే ఎస్సీ వర్గీకరణ జరగడం సంతో షంగా ఉందన్నారు. ఇప్పుడు ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం లభించడం పట్ల యావత్ మాదిగలంతా సంతోషంగా ఉన్నాం^న్నారు. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1శాతం, గ్రూపు-2లో 18 ఉపకులాలకు 6.5 శాతం,



గ్రూపు-3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు అమల య్యేలా ఆమోదం తెలపడం సంతోషంగా ఉందన్నారు. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుందని.. దీని వలన ఇప్పటి వరకు నష్టపోయిన ఎంతో మందికి న్యాయం జరుగుతుందన్నారు. అలాగే త్వరలో విడుదల చేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్ తోనే విద్య, ఉద్యో గాల్లో రిజర్వేషన్లు సమానంగా అందేలా చూస్తా మని చెప్పడం.. ముఖ్యమంత్రి చంద్ర బాబుకు దళితుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియ జేస్తోంద న్నారు.అందుకేదళితులంతాముఖ్యమంత్రి చంద్ర బాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు స్పష్టం చేశారు. ఇన్ని రోజులు వైసీపీ దళితుల పేరు చెప్పి రాజకీయాలు చేసింది కానీ మా జాతికి చేసిన న్యాయం ఏమీ లేదన్నారు. పైగా మా ఓట్లతో గెలిచి మాకే అన్యాయం చేశారన్నారు. దళిత జాతి మొత్తం ఇక నుంచి టీడీపీ వెంటే ఉంటుందన్నారు. ఈ సమావేశంలో లక్ష్మన్న, ఆనంద్, దస్తగిరి, కుమార స్వామి, ముత్యాలు, వెంకటప్ప, రామకృష్ణ, భైరవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి నూతన కార్యాలయాన్ని పరిశీలన

– మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

– శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు అంజినప్ప

**పుట్టపర్తి ఏప్రిల్ 17 మనంన్యూస్ :** శ్రీసత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రం లో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు అంజినప్పలు గురువారం పరిశీలించారు. జిల్లా కేంద్రం పుట్టపర్తి లో టీడీపీ కార్యాలయం పుట్టపర్తి సమీపంలోని మామిళ్ళ కుంట సమీపంలో నూతన కార్యాలయం రూపుదిద్దుకుంది. నూతన కార్యాలయాన్ని గురువారం పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పరిశీలించారు. కార్యాలయంలో ఫర్నిచర్‌తో పాటు ఫ్యాన్లు కుర్చీలు తగినన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అతి త్వరలో హిం దూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ , జిల్లా మంత్రులు, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రులు , ఎమ్మెల్యేలు ,ఎంపీ చేతుల మీదుగా జిల్లా కేంద్రంలో నూతన టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.



## కేంద్ర ఆర్థిక సంఘం సమావేశంలో సర్పంచ్



**రాప్తాడు, ఏప్రిల్ 17, మనంన్యూస్:** కేంద్ర ప్రభుత్వం 16వ ఆర్థిక సంఘం కమిషన్ తిరుపతిలో నిర్వహించిన పర్యటన,సమావేశానికి రాప్తాడు సర్పంచు సాకేతిరుపాలురెండురోజులుహాజరయ్యారు.సమావేశంలోగ్రామ పంచాయతీ లో నిర్వహించే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయు విధానంపై అవగాహనకల్పించారన్నారు.కేంద్రప్రభుత్వంమంజూరుచేసేనిధులతో గ్రామం లోరెట్టింపుఅభివృద్ధిపనులుచేయించిఅందుబాటులోకి తీసుకొస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ నెల 16,17 తేదీలలో సమావేశంలో సర్పంచులు పాల్గొన్నారు.

## సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యవంతంగా

సూపర్వైజర్ జ్యోతి



**గార్లదిన్నె ఏప్రిల్ 17 మనంన్యూస్:** మండల పరిధిలోని కల్లూరు గ్రామం నందు మూడవ అంగన్వాడి సెంటర్ నందు ఏర్పాటు చేసినటువంటి పోషణ పక్వాడ కార్యక్రమంలో హాజరైనటువంటి సూపర్వైజర్ జ్యోతి సమావేశానికి పాల్గొన్నటువంటిచిన్నపిల్లలతల్లులకుపోషణపక్వాడ విలువలను తెలియజేస్తూ తమ పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చేటువంటి పోషక విలువలతో కూడుకున్నటువంటి ఆహార పదార్థాలతో పాటు పండ్లు కూరగాయలతో కూడుకున్నటువంటి ఆహారాన్ని కూడా పిల్లలకు సమతుల్యంగా అందించినప్పుడే వారికి వారి వయసుకు తగ్గట్టుగా బరువు ఎత్తు ఉండడం జరుగుతుందని ఆమె తెలియజేశారు అంగనవాడి కేంద్రంలో ప్రతినెల ఒకటో తారీకు నుండి పదో తారీకు వరకు తమ పిల్లల బరువులను అంగన్వాడి కేంద్రాలలో నిర్ధారించుకొని ఉండాలని అలాగే వయసుకు తగ్గట్టుగా బరువులు కచ్చితంగా ఉంటేనే ఎంతో ఆరోగ్యంగా ఉన్నట్లు గుర్తించడం జరుగుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సరోజ లక్ష్మి గౌరీ రమాదేవి శాంతమ్మ హెల్పర్స్ ఊర్మిళ చిన్న పిల్లల తల్లులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## స్కౌట్ ఉద్యమంలో చేరడం వల్ల విద్యార్థులలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి

స్కౌట్ మాస్టర్ నాగరాజు

**గార్లదిన్నెఏప్రిల్ 17 మనంన్యూస్:** స్థానిక ఆదర్శ పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు జనవరి 3 నుండి ఏప్రిల్ 2 వరకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో చేరిన 24 మంది స్కౌట్స్ 20 మంది గైడ్స్ విద్యార్థులు ప్రవేశ సిలబస్ పూర్తి చేసుకోవడం జరిగింది. అందులో ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ప్రవేశ సిలబస్ పై పరీక్షలు నిర్వహించడం జరిగింది.విద్యార్థులలో నాయకత్వం లక్షణాలు, దేశభక్తి, పరోపకారం, ప్రకృతి పరిరక్షణ, సోదర భావం పెంపొంది%శీ%చేయాలి. అదేవిధంగా ప్రథమ చికిత్స విపత్కర పరిస్థితులు సంభవించినప్పుడు బాధితులను ఎలా ఆదుకోవాలని విధానాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు నేర్పిస్తారని, విద్యార్థులకు ఈ సర్టిఫికేట్స్ ఉన్నత చదువులకు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్, స్కౌట్ మాస్టర్ నాగరాజు , గైడ్ కెప్టెన్ వాణి పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

- పాస్టర్ల గౌరవ వేతనం విడుదలకు కృషి చేసిన సీఎం చంద్రబాబు
- సీఎం చంద్రబాబు రుణపడి ఉంటాం : పాస్టర్లు
- టీడీపీ క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు




**అనంతపురం, ఏప్రిల్ 17, మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని పాస్టర్లకు ఏడు నెలల గౌరవ వేతనం విడుదల చేసేందుకు కృషి చేశారని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు క్రైస్తవులకు అండగా ఉంటుందని, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే క్రైస్తవులు బాగుపడతారన్నారు. తెలుగుదేశం పార్టీ క్రైస్తవుల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, గత సంవత్సరం జూలై నుండి నవంబర్ వరకు అందాల్సిన 7 నెలల గౌరవ వేతనాన్ని పాస్టర్ల అకౌంట్ లోకి రెండు రోజుల్లో జమ చేయనుందని తెలియజేశారు. రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిలో భాగంగానే క్రైస్తవులు అభివృద్ధి చెందాలని ఆలోచనతో అన్ని విధాలుగా క్రైస్తవులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. క్రైస్తవులందరూ సీఎం చంద్రబాబు నాయుడు ఎల్లకాలం సంతోషంగా ఉండాలని ప్రార్థన చేయాలని తెలియజేశారు. ఈస్టర్ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే నూతన ఎన్రోల్మెంట్ నోటిఫికేషన్ వస్తుందని పాస్టర్లందరూచర్చికిసంబంధించిన డాక్యుమెంట్ లు రెడీ చేసు కోవాలని ఈటె స్వామిదాసు తెలియజేశారు. అనంతరం పాస్టర్లు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాస్టర్ల ఏడునెలలగౌరవవేతనాన్నివిడుదలచేస్తున్నందుకుఆయనకురుణపడి ఉంటామని తెలియజేశారు.సీఎం చంద్రబాబు కోసం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# పీఎఫ్ సమస్యలను పరిష్కరించండి : ఎస్టీయూ



**అనంతపురం, ఏప్రిల్ 17, మనంన్యూస్ :** ఉపాధ్యాయుల పీఎఫ్ సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయూ ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ శ్రీ రామచంద్రారెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ఎస్టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నీలూరు రమణారెడ్డి, ఎస్.రామాంజనేయులు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉపాధ్యాయులు నెల నెలా చెల్లిస్తున్న పిఎఫ్ రికవరీలు 2021 మార్చి నుండి ఆన్ లైన్ చేయడం లేదని వారు తెలిపారు. రాష్ట్రంలో ఇతర జిల్లాలలో పిఎఫ్ ఆన్లైన్ ప్రక్రియ అప్డేటెడ్ గా ఉన్నదని, ఇక్కడ మాత్రం సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండడమేమిటని ప్రశ్నించారు. నెలనెలా జీతం నుండి తాము చెల్లిస్తున్న డబ్బులు పిఎఫ్ ఖాతాలో అప్డేట్ చేయకపోవడంతో ఉపాధ్యాయులు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వెంటనే ఉపాధ్యాయుల పిఎఫ్ ఖాతాను అప్డేట్ చేయాలని కోరారు. అలాగే పిఎఫ్ రుణాలు, ఫైనల్ పేమెంట్లు త్వరితగతిన చెల్లించాలని డిమాండు చేశారు. కారుణ్య నియామకాల కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వెంటనే ఉన్నతాధికారులతో సంప్రదించి కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి సూర్యుడు రాష్ట్ర కార్యదర్శి కె చంద్రశేఖర్ రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ కృష్ణ మోహన్,జిల్లా కార్యదర్శి జి మల్లిఖార్జున జిల్లా ఉపాధ్యక్షుడు నాగభూషణ, సీనియర్ నాయకులు పి మధుసూదన్ రావు, మండల నాయకులు రామక్రిష్ణ, కరణం చంద్ర శేఖర రావు, ఈశ్వరయ్య, నారాయణ స్వామి, జయన్న తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్లలో ప్రాథమిక తరగతులు విలీనం చేయడం సమంజసం కాదు..

– జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపీటీఎఫ్ ఆర్.శ్రీనివాస్ నాయక్



**అనంతపురం, ఏప్రిల్ 17, మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 900 ఉన్నత పాఠశాలలో 3, 4, 5 తరగతులను అలానే కొనసాగించాలని, అంతటితో ఆగకుండా 1, 2 తరగతులకు కూడా హైస్కూల్లో విలీనం చేస్తామని విద్యాశాఖ పేర్కొందని జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపీటీఎఫ్ ఆర్.శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 117 జీవో పూర్తిగా రద్దు చేసి హైస్కూల్లలోని 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోకి వెనక్కి పంపి ప్రాథమిక పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తుంటే విద్యావ్యవస్థలోని అధికారులు 1, 2 తరగతులను కూడా హైస్కూల్లో విలీనం చేయడం ఎంతవరకుసమంజసం.గత ప్రభుత్వం 117 జీవో తీసుకువచ్చి 3, 4, 5 తరగతులను హైస్కూల్లలో విలీనం చేయడంతోప్రభుత్వ ప్రాథమిక విద్యావ్యవస్థ నిర్వీర్యం అయింది దని ఉపాధ్యాయ లోకం గగ్గోలు పెడుతుంటే..మూలిగేనక్కపై తాటికాయ పడ్డట్టు.. ప్రస్తుత ప్రభుత్వం 1, 2 తరగతులను కూడా హైస్కూల్లో విలీనం చేస్తే ప్రాథమిక విద్యా వ్యవస్థ పూర్తిగాదెబ్బతింటుందనిఇంకో ఒకటి,రెండుసంవత్సరాలలో ప్రాథ మిక పాఠశాలలే లేకుండా మూతపడే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు.

# వారపు సంతలో ట్రాఫిక్ సమస్య...




**సోమందేపల్లి టౌన్ ఏప్రిల్ 17 మనం న్యూస్ :** ప్రతి గురువారం మండల కేంద్రంలో జరిగే వారపు సంతలో సుమారు 42 గ్రామాలకు చెందిన మహిళలు ప్రజలు కూరగాయల కోసం రావడం జరుగుతుంది. అయితే ప్రైవేటు కి అనుబంధ పరిశ్రమ బస్సులు, 407, ఐచర్ వంటి భారీ వాహనాలు ప్రభుత్వ బస్సులు రాకపోకల వలన ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. దీంతో వ్యాపారులు,కొనుగోలు దారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ సమస్యను గుర్తించి వాహనాల రాకపోకలకు గత వారపు సంత జరిగే ఒక్కరోజు కొత్త జాతీయ రహదారి మీదుగా రాకపోకలకు మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకొని సమస్యను పరిష్కారం చేయాలని స్థానిక ప్రజలు మండల మండల సిపిఎం, సిపిఐ పోలీస్ అధికారి రమేష్ బాబు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గత గురువారం వారపు సంత రోజు సందర్భంగా ప్రత్యేకంగా పోలీసులను సిబ్బందిని కేటాయించి ట్రాఫిక్ అంతరాయాన్ని పరిష్కారం చేసినందుకు పోలీసు వారికి వివిధ వర్గాల ప్రజలతో పాటు, సిపిఎం పార్టీ మండల అభినందనలు తెలిపారు. అయితే ఈ గురువారం మళ్లీ అదే సమస్య రావడంతో వ్యాపారస్తులు ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు, పోలీస్ శాఖ వారు, సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించి శాశ్వత పరిష్కార మార్గాలు చూపాలని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు.

## చెక్కతో శిల్పాన్ని చెక్కి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి బహుమతిగా ఇచ్చిన కార్పెంటర్స్



- ప్రేమతో శిల్పాన్ని చెక్కి జీవితాంతం గుర్తుండిపోయేలా గిఫ్ట్ ఇచ్చి,ప్రేమను చూపారు
- కార్పెంటర్ల కోరికను తీర్చేందుకు కృషి చేస్తా - గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు ఏప్రిల్ 17 మనం న్యూస్ :** గుంతకల్లులో కార్పెంటర్లు మానవుడే మహనీయుడు అనడానికి నిదర్శనం చెక్కతో శిల్పాన్ని చెక్కి అచ్చు గుద్దినట్టుగా నా విగ్రహాన్ని ప్రేమతో బహుమతిగా ఇచ్చి నందుకు కార్పెంటర్లకు జోహార్లు తెలుపుతూ వారి కోర్కెలు కచ్చితంగా నెరవేర్చేవిధంగా కృషి చేస్తానని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఈద్గా ఫంక్షన్ హాల్ లో కార్పెంటర్స్ ఐక్యమత్య సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ,గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పెంటర్లు శిల్పి భాష, షేక్షావలి, పప్పూరు భాష, టెంకాయల యూసుఫ్ గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామికి ఘన సన్మానం పలికి శాలువా వేసి పూలమాలవేసి సత్కరించారు. అనంతరం ఎంతో అద్భుతంగా చెక్కతో చెక్కిన గుమ్మనూరు జయరాం శిల్పాన్ని విగ్రహాన్ని గుంతకల్ ఎమ్మెల్యేకి బహుమతిగా కార్పెంటర్లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మానవుడే మహనీయుడు అనడానికి నిదర్శనం ఈ శిల్పమే అన్నారు. ఎంతో ప్రేమ నూ పోసి చెక్కతో ఈ శిల్పాన్ని చెక్కిన కార్పెంటర్లకు జోహార్లు అన్నారు. ఇలాంటి ప్రేమను చూపించి జీవితాంతం గుర్తుండిపోయేలా గిఫ్ట్ ని అందించారని తెలిపారు. కార్పెంటర్లు జీవనా ఉపాధికి కావలసిన స్థలాన్ని అందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. జీవితాంతం గుర్తుండిపోయేలా కార్పెంటర్లకు ఈ కోరిక తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ హిమబిందు,రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మెంబెర్ కేసి. హరి,టీడీపీ పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్,టీడీపి టౌన్ సెక్రటరీ గుజిరిఖాజా,గుమ్మనూరువెంకటేష్, కౌన్సిలర్ అరుణ,వాల్మీకిరాము,నందీశ్వర్,ఆలర్సి వీరేష్, కూటమి సభ్యులు, కార్పెంటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి

బిజెపి తీర్థం పుచ్చుకున్న రూరల్ బీసీ నాయకులు



**ధర్మవరం ఏప్రిల్ 17 మనంన్యూస్ :** ధర్మవరం రూరల్ మండలం దర్శినమల గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గ నాయకులు గురువారం బీజేపీ లో చేరారు.దర్శినమల గ్రామానికి చెందిన ఎం.ధనుంజయ, ఎం.నరేష్, నడిమిగడ్డ పల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్, బాల సూర్యనారాయణ, ఆదినారాయణ, హరి, అంకె నారాయణ, రామాంజిలు వారి అనుచర వర్గంతో కలిసి మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీశ్ బాబు, నాయకులు అంబటి సతీష్, బీజేపీ రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్రలకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నిరంతర అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారన్నారు. ఈ అభివృద్ధిని చూసి, అందులో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో బీసీ సామాజిక వర్గ నాయకులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారన్నారు. తమ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రజల మన్ననలు పొందుతున్నా యన్నారు. అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు తమ ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల కోసం పాటుపడే ప్రతి ఒక్కరికి బీజేపీలో గౌరవస్థానం ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని హరీష్ బాబు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి ధర్మవరం రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్రశేఖర్, నాయకులు అంబటి సతీష్, మాజీ రూరల్ అధ్యక్షులు భక్తవత్సల నాయుడు, మైనార్టీ నాయకులు నబి రసూల్, ఏకిల లక్ష్మీనారాయణ, నేలకోట రాము, జూటూర్ వెంకటేష్, సుబ్బారావు, పేట పవన్ కుమార్ రెడ్డి, పోతుకుంట రాజు, గొట్లూర్ అనిల్, ఓం ప్రకాష్, నంద నాయక్ చిరంజీవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థునులను అభినందించిన ఎమ్మెల్యే



**రాయదుర్గం ఏప్రిల్ 17 మనం న్యూస్ :** జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల యందు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు.కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు.ఈ నేపథ్యంలో పట్టణం లోని స్థానిక లక్ష్మీ బజార్ రోడ్డు నందు గల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు మార్చ్ 2025 ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి కళాశాల గ్రూప్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థును ఘనంగా సత్కరించారు. గురువారం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆ కళాశాల టాపర్ గా నిలిచిన ఎ.తస్లింకు రూ.10 ప్రైజ్ మనీ ప్రోత్సాహకాన్ని అందించారు. ఇతర విద్యార్థులను ప్రోత్సాహకరమైన ఉపన్యాసంతో తన శుభాకాంక్షలు తెలియజేశారు.కళాశాల ప్రధానాచార్యులు దండు విజయభాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ కళాశాలలో ఐ పి ఈ మార్చ్ 2025 ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థి ప్రతిభారత్నాలను నేడు సత్కరించుకోవడం ఎంతో ఆనందదాయకం అని కొనియాడారు. విద్యార్థులందరూ బాగా కష్టపడి చదివి భవిష్యత్తుకు బంగారుబాట వేసుకొని ఉన్నత శిఖరానికి ఎదగాలని మీ మీ తల్లితండ్రులకు,మీ గురువులకు మంచి పేరు తీసుకొనిరావాలని తెలిపారు. అనంతరం సన్మాన గ్రహీతులయినటువంటి విద్యార్థులు మాట్లాడుతూ తమ విజయానికి కారణాలు చెబుతూ స్టడీ అవర్స్, యూనిట్ టెస్ట్ లు, గ్రాండ్ టెస్టులు, "100 రోజుల సంకల్ప" ప్రోగ్రాం లో భాగంగా మేం ఎంతో శ్రమ పడ్డాము అదే స్థాయిలో గురువులు , తల్లిదండ్రులు మమ్మల్ని ప్రోత్సహించారు అని భావోద్వేగానికి గురై, కళాశాల ప్రధానాచార్యులు డి. విజయభాస్కర్ప్రోత్సాహంతోమంచిప్రణాళికతోఅడుగులు ముందుకు వేశామని తెలియజేశారు.కళాశాల షైనింగ్ స్టార్స్ కు రాయదుర్గం ఎమ్మెల్యే శ్రీ కాలవ శ్రీనివాసులు మరియు ప్రధానాచార్యులు దండు విజయభాస్కర్ మరియు అధ్యాపక బృందం సన్మానించారు.సన్మాన గ్రహీతల ప్రతిభా రత్నాల ద్వితీయ సంవత్సరం సన్మాన గ్రహీతల ప్రతిభా రత్నాలు వివరాలు ఇలా ఏ. తస్లీమ్ 970/1000,బైపిసి2.కేనాగేశ్వరి944/1000,బైపిసి3.వి ప్రవల్లిక 938/1000, బైపిసి4.పి సుహాన 930/1000, బైపిసి5.ఎస్ జయశ్రీ 909/1000, బైపిసి6. బిందిని879/1000,సీఈసీ7. ఎం పుష్పాంజలి 872/1000, సీఈసీ. 8. ఎన్ కృష్ణవేణి, 861/1000 సీఈసీ. 9. బి పవిత్ర 821/1000 హెచ్ఈసీ. ప్రథమసంవత్సరంలోవిద్యార్థులువివరాలుఇలా 1. ఎస్ తాంజీలా, 418/440, బైపిసి 2. ఎం జాహ్నవి, 425/470, ఎంపీసీ 3. సి సంధ్య, 422/470, ఎంపీసీ 4. బి అర్పిత, 448/500, సీఈసీ 5. పి మేఘన, 441/500, సీఈసీ 6. పి షాహిన, 409/440, బైపీసీ 7. సి సౌమ్య, 403/440, బైపిసి 8. జి మంజుల, 429/500, హెచ్ ఇ సి 9. పి సంజన, 413/440, ఎంపీసీ 10. హెచ్ సాదియా మిస్బా, 406/440, ఎంపీసీపైన తెలిపినటువంటి విద్యార్థునులకు అభినందన తెలుపుతూ సన్మానం చేయడం జరిగింది. విద్యార్థునులు అధ్యాపక బృందానికి, ప్రధాన ఆచార్యులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## అంగరంగా వైభవంగా శ్రీ ద్యామలాంభదేవి రథోత్సవం : పోటెత్తిన భక్తజనం

**అమరాపురం,ఏప్రిల్ 17,మనంన్యూస్:** కర్నాటకలోని చిత్రదుర్గ జిల్లా శ్రీక్షేత్ర హిరేగుంటనూరు శ్రీ ద్యామలాంభదేవి రథోత్సవంను గురువారం భక్తి శ్రద్ధలతో అంగరంగా వైభవంగా నిర్వహించారు.అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా గురువారం ఉదయం అమ్మవారికి వివిధ అభిషేకములు,కుంకుమర్చనలు,జరిపి ప్రత్యేకఅలంకరణచేసిమహా మంగళ హారతీ,తీర్థ ప్రసాదం స్వీకరించారు.అదేవిదంగా అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో ఉన్న శ్రీ వీరభద్రస్వామి,శ్రీ ఆంజనేయ స్వామిలకు ప్రత్యేక ఆకాంకరణ జరిపి విశేష పూజలు జరిపారు.సాయంత్రం 5గంటలకు అమ్మవారి గర్భగుడి నుండి ఉత్సవ మూర్తిని మేళతాళాలతో బయటకు తీసుకొచ్చి జాతర మహోత్సవం సందర్భంగా ప్రత్యేక అలంకరణతో సిద్ధం చేసిన రథంలో కూర్చుండబెట్టి మహా మంగళ హారతీనిచ్చి భక్తులు రథంను లాగి టమామొక్కు బడులుతీర్చుకున్నారు. అమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా యావ న్మంది భక్తులకు దేవాలయం కమిటీ అభివృద్ధి సేవా ట్రస్టు అధ్వర్యంలో అన్నసంతర్పణ నిర్వ హించారు.అమ్మవారిజాతర మహోత్సవాలు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాలయ కమిటీ అధ్యక్షులు,కార్యదర్శులు,అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## మహారాష్ట్ర వలస కూలీలకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలి

- మహారాష్ట్ర వలస కూలీలు ఎమ్మెల్యే దగ్గుపాటికి వినతి



**అనంతపురం ,జులై 17 మనం న్యూస్:** అనంతపురం అర్బన్ పరిధిలో గల రాజీవ్ కాలనీ గ్రామపంచాయతీ నందు నివసిస్తున్న మహారాష్ట్ర వలస కూలీలు గత 40 సంవత్సరములుగా మహారాష్ట్ర నుండి వలస వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారు. రాజీవ్ కాలనీ నందు నివాసాలు ఏర్పాటు చేసుకుని కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఎన్ని ప్రభుత్వాలు మారిన మాకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయలేదని. స్థానిక రాజీవ్కాలనీటిడిపినాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లిన మహారాష్ట్ర కు చెందిన రాజీవ్ కాలనీ వాసులు అర్జీ అంద జేశారు. ఎమ్మెల్యే స్పందించి వెంటనే ఫోన్ చేసి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరి, శోభ, మరియు రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎస్సీ ఉపవర్గీకరణకు కేబినెట్ ఆమోదం : సామాజిక న్యాయానికి చారిత్రాత్మక ముందడుగు

- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె ఏప్రిల్ 17 మనం న్యూస్:** శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నట్లు, ఎస్సీ ఉపవర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలపడం సామాజిక న్యాయసాధనలోఒకచారిత్రాత్మకమైలురాయి అని అభివర్ణించారు. దశాబ్దాలుగా న్యాయం కోసం పోరాడుతున్న దళిత వర్గాల ఆకాంక్షలకు తీరుదల ఈరోజు లభించిందని ఆమె తెలిపారు."ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదిక ఆధారంగా, మంత్రుల కమిటీ సిఫారసులతో ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపింది. 200 పాయింట్ల రోస్టర్ విధానం ప్రకారం రిజర్వేషన్లు సమానంగా పొందేలా చర్యలు చేపట్టడమే ఇందుకు నిదర్శనం," అని అన్నారు.ఈ వర్గీకరణలో భాగంగా గ్రూప్-1కి 1 శాతం, గ్రూప్-%2కి 6.5 శాతం, గ్రూప్-3కి 7.5 శాతం రిజర్వేషన్లు కేటాయించినట్లు, తద్వారా అన్ని ఎస్సీ ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు."రాబోయే డీఎస్సీ నోటిఫికేషన్ నుంచే ఈ రిజర్వేషన్లు అమల్లోకి రానున్నాయి. ఇది విద్య, ఉద్యోగాల్లో సమాన అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం చూపిన సంకల్పానికి నిదర్శనం," అని శ్రావణి శ్రీ పేర్కొన్నారు."మాల, మాదిగ, ఇతర ఉపకులాల మధ్య న్యాయం చేయాలన్న దీర్ఘకాల సమస్యకు శాశ్వత పరిష్కారానికి ఈ నిర్ణయం బీజం వేస్తుంది. ఇది దళితుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే నిర్ణయం. ప్రజలందరూ దీనిని స్వాగతించాలి," అని ఆమె అన్నారు.

# శ్రీ షిర్డి సాయిబాబాకు ప్రత్యేక పూజలు

– అన్నదానంనకు అనూహ్య స్పందన



**మడకశిర,ఏప్రిల్ 17,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని రెండవ షిర్డిగా ప్రసిద్ధి చెందుతున్న శ్రీ షిర్డి సాయిబాబా కు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం అర్చకులు తెలిపారు. ఉదయం బాబాకు వివిధ అభిషేకములు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి,మహా మంగళ హారతీ,తీర్థ ప్రసాదం వినియోగించారు.బాబా సన్నిదానంలో దేవాల యం కమిటీ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారముల తోప్రతిరోజునిర్వహించేఅన్నదానం కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత భక్తులే కాక కర్నాటక,ఆంధ్ర ప్రాంతాలనుంచివివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# 22న రాప్తాడులో వాహనాలు వేలం



**రాప్తాడు, ఏప్రిల్ 17, మనం న్యూస్:** రాప్తాడు పోలీస్ స్టేషన్లో పోలీసులు సీజ్ చేసిన ద్విచక్ర వాహనాలను ఈ నెల 22న వేలం వేస్తున్నట్లు రాప్తాడు సిఐ శ్రీహర్షతెలిపారు.సీఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ఆవరణంలో సీజ్ చేసిన వాహనాలనునిల్వఉంచామన్నారు. వాహనాలవేలంలోపాల్గొనేవ్యక్తులు ముందుగానే పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు.

# ఎండ వేడిమికి మహిళ రైతు మృతి



**చెన్నేకొత్తపల్లి ఏప్రిల్ 17 మనంన్యూస్:** మండలంలోని న్యామద్దల పంచాయతీ హర్యాన్ చెరువు గ్రామం లో గురువారం తన సొంత పొలంలో టమోటా పంటను సేకరిస్తూ ఎండ వేడిమికి అస్వస్థత కు గురి కావడంతో మహిళా రైతు మృతి చెందింది. మహిళా రైతు లక్ష్మీదేవి (48) అస్వస్థతకు గురి కావడంతో వెంటనే సికేపల్లి మండల కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకోవడం జరిగింది. మహిళా రైతు మృతి తో హరియన్ చెరువు గ్రామం కన్నీటి పర్వతమైంది.

# కొత్తపేట గ్రామంలో టిడిపి సభ్యత్వం ఐడి కార్డులు పంపిణీ

**గుత్తి రూరల్ ఏప్రిల్ 17 మనంన్యూస్ :** గుత్తి మండల పరిధిలోని కొత్తపేట గ్రామం స్ సి కాలనీ నందు టిడిపి సభ్యత్వం ఐడికారులను ఎస్సీ కాలనీ బూత్ ఇన్చార్జ్ సూరి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుత్తి టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో తెలుగుదేశం సభ్యత్వం ఐడి కార్డులు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినయ్ రాము కళ్యాణ్ కర్ణ అంజి మరియు మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు



# ఇంటర్ ఫలితాల్లో ఘనత సాధించిన షబనాజ్‌కు గుంతకల్లు ఎమ్మెల్యే లాప్టాప్ బహుకరణ

– ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన గుంతకల్లు విద్యార్థినిని సత్కరించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు ఏప్రిల్ 17 మనం న్యూస్ :** పట్టణంలో ని 25వ వార్డుకు చెందిన శస్త్ర జూనియర్ కళాశాల విద్యార్థిని షభనాజ్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్రంలో ప్రథమ ర్యాంకు సాధించిన విషయం తెలుసుకున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్లు మంచి పేరు తెచ్చిన ఆణిముత్యం అని ఆమెకు చిరు కానుకగా గురువారం ఉదయం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్లు ఇన్చార్జి నారాయణస్వామి షబానాచ్ ఇంటికి వెళ్లి ఆమెను సత్కరించి 57,500 రూపాయల విలువ గల లాప్టాప్ ను బహుమతిగా బహుకరించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ.. విద్యార్థినికి భవిష్యత్తులో ఎలాంటి సహాయమైనా అందిస్తానని హామీ ఇవ్వడంతో షబనాజ్ తను ఎంబిబిఎస్ చదివి ఆపై కలెక్టర్ గా అవ్వాలని ఉందని కోరికను, లక్ష్యాన్ని తెలపడంతో భవిష్యత్తులో డాక్టర్ అయితే జిల్లా ప్రధాన ఆస్పత్రికి పెద్దడాక్టర్ గా, కలెక్టర్ అయితే మన అనంతపురం జిల్లాకి విధులు నిర్వహించే స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ తనను ఇంతలా ప్రోత్సహిస్తు, లాప్టాప్ బహుమతిగా ఇచ్చి భవిష్యత్తుకు భరోసా అందించినందుకు వచ్చిన శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంకి మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామికి విద్యార్థిని షబానాజ్, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్ అరుణ, టిడిపి పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, టిడిపి పట్టణ కార్యదర్శి గుజరి కాజా, నందీశ్వర్,సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రుల పర్యటనలను జయప్రదం చేయండి

– ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజు

**మడకశిర,ఏప్రిల్ 17,మనంన్యూస్:** నేడు శుక్రవారం మడకశిర నియోజకవర్గంలో వివిధ అబివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలకు హాజరు కానున్న రాష్ట్ర మంత్రుల పర్యటనలను జయప్రదం చేయాల్సిందిగా ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు.మడకశిర పట్టణంలోని మధుగిరి రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ తిప్పే స్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,తదితరులు కలసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర మంత్రులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్,రెవెన్యూ,జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,బీసీ వెల్ఫేర్,జవుళి,చేనేత శాఖ మంత్రి ఎస్.సవిత,హిందూపురం ఎంపీ బికె పార్థసారథి,తదితరులు పాల్గొనే కార్యక్రమాలను జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు.శుక్రవారంఉదయం మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు నూతన కార్యాల యంను ప్రారంభిస్తారన్నారు.మధ్యాహ్నం మడకశిర మండలం వైబిహళ్లిలో నూతంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభిస్తారన్నారు. 1గంటలకు రొళ్ల మండలం రంగనహళ్లి లో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం నకు శంకుస్థాపన చేస్తారన్నారు. మధ్యా హ్నం 2గంటలకు అగళి మండలం ఇనగలూరులో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం.3గంటకు గుడిబండ మండలం కెకె పాళ్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం నకు భూమి పూజలో పాల్గొం టారన్నారు. అనరాపురం మండలం,శివరంలోవిద్యుత్‌సబ్‌స్టేషన్ ప్రారంభిస్తారన్నారు.సాయంత్రంమడకశిరమండలం కదిరేపల్లిలో కొత్తగా విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభిస్తాం న్నారు.కె.గుండుమలలో కొత్తగా నిర్మించే విద్యుత్ సబ్‌స్టేషన్‌కుశంకుస్థాపనచేస్తారనివారు వివారుంచారు.ఈకార్యక్రమంలోమండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,నాయకులుతదితరులు పాల్గొన్నారు.



# పంట రుణాలు బంగారు రుణాలను వడ్డీతో రెన్యువల్ చేయాలి

**చెన్నేకొత్తపల్లి, ఏప్రిల్ 17 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ మేనేజర్ కు గురువారం రాప్తాడు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ జిలకర ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి వన్నా చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తహసిల్దార్ కుపంటరుణాలు,బంగారు రుణాలకు సంబంధించి జాతీయబ్యాంకులుఅయిన కెనరా బ్యాంక్, ఏపీజీబీ బ్యాంక్ , సొసైటీ బ్యాంకులలో వడ్డీ మాత్రమే కట్టించుకునిరుణాలను రెన్యువల్ చేయవలసిందిగా తహసిల్దార్ కు, కెనరా బ్యాంక్ చెన్నేకొత్తపల్లి బ్రాంచ్, ఏపీజీబీ ఎన్ఎస్ గేట్ బ్రాంచ్ మేనేజర్ల ను కోరడం అడగడం జరిగింది. అదేవిధంగా ఎటువంటి తనకా లేకుండా ఐదు లక్షల వరకు కిసాన్ క్రెడిట్ కార్డులను ఐదు లక్షలు లిమిట్ తో



కిసాన్ క్రెడిట్ కార్డులు కూడా మంజూరు చేయవలసిందిగా ఆ మెమరాండంలో కోరడమైనది. విషయంపై తహసిల్దార్ స్పందిస్తూ రైతుల వినతి పత్రాన్నికలెక్టర్ కు నివేదిక రూపంలో పంపిస్తామని తెలియజేశారు. అలాగే కెనరా బ్యాంక్ మేనేజర్ ఈ విషయంపై ఎస్ఎల్‌బిసి గైడ్లైన్స్ మేరకు నడుచుకుంటున్నామని మీరు ఇచ్చిన మెమరాండమును ఎస్ఎల్‌బి సి వారికి నివేదిస్తామని తెలియ జేశారు. రైతుల అభ్యున్నతి కోసం మా బ్యాంకు ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని రైతుల గురించి ఆలోచించేది మా బ్యాంకు మాత్రమేనని ఇది రైతుల బ్యాంకు అని ఎల్లప్పుడూ రైతులు అండగా ఉంటుందని వారు తెలియజేశారు. ఇదేవిధంగా ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్‌కూడాతెలియజేశారు.మా బ్యాంక్ ఎప్పటికీ బంగారురుణాలుపంటరుణాలు గాని వడ్డీ మాత్రమే కట్టించుకొని రెన్యువల్ చేస్తున్నాము అనిమేనేజర్ తెలియజేశారు.రాప్తాడునియోజకవర్గ బిజెపి కన్వీనర్‌జిలకరఆంజనేయులు,మండలప్రధాన కార్యదర్శివన్నాచంద్రశేఖర్‌రెడ్డి,శివమూర్తి,కిసాన్ మోర్చా అధ్యక్షులువన్నానారాయణరెడ్డి,విస్తారక్, చిత్ర శివయ్య,కార్యకర్తలువెంకట్రామిరెడ్డి,వినోద్ కుమార్, భాస్కర్‌రెడ్డి,రామ్మూర్తి,రాప్తాడు సోషల్ మీడియా కన్వీనర్ పలువురు మండల రైతులు పాల్గొన్నారు

# నేలరాలిన మామిడి రైతుల ఆశలు



గాలివాన బీభత్సానికి రాలిపోతున్న మామిడికాయలు

**శెట్టూరు ఏప్రిల్17 మనంన్యూస్ :** ఈదురు గాలులుబీభత్సానికి మామిడి రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చాయని రైతు కట్ల నరసింహప్పవా పోయారు. మండల పరిధిలోని అనుంపల్లిగ్రామానికి చెందిన రైతు కట్ల నరసింహప్పకు ఉన్న మూడు ఎకరాల విస్తీర్ణంలో మామిడి చెట్లు ఉన్నాయి. అయితే బుధవారం రాత్రి ఈదురు గాలులూ ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి బీభత్సమైనఈదురు గాలులు వీచడంతో దాదాపుగా 80శాతానికి పైగా మామిడికాయలు నేలరాలయి. సమీప మామిడి రైతులు రమేష్ కట్ల వన్నూరప్ప ప్రహ్లాద జయమ్మ రైతులు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది పగలు భారీ ఎండ సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి గాలులు వీస్తుండటంతోమామిడి రైతులకు కంటిమీద కునుకు ఉండటం లేదని మండల వ్యాప్తంగా ఉన్నమామిడిరైతులుతీవ్ర నిరాశతో వున్నారు. ఈ సంఘటనను పర్యవేక్షించాల్సిన ఉద్యానశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వం మామిడి రైతులను ఆర్థికంగాఆదు కొనే విదంగా కృషిచేయాలని మామిడి రైతులు కోరారు.. ఈ విషయం పైమండల ఉద్యానశాఖ అధికారిణి గౌసియాబేగం ను వివరణకోరగా.. జరిగిన నష్టాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని వారు తెలిపారు..



## రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు



**ధర్మవరం ఏప్రిల్ 17 మనంన్యూస్ :** సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలంగుడిపల్లిలోని సబ్జా గంటా రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో ధర్మవరం శ్రీ లలితా నాట్య కళానికేతన్ చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.నాట్య గురువులు బాబు బాలాజీ, కమలా బాలాజీ, రామ లాలిత్యలతో పాటు పదిమంది చిన్నారులు నాట్య ప్రదర్శనలిచ్చారు. శ్రీరంగనాథస్వామిసన్నిధిలోఅన్నమయ్యసంకీర్తనలనృత్యాలుచేశారు. అదేవిధంగా రామలాలిత్య చేసిన రామాయణ నృత్య రూపకం అందరినీ అలరించింది.తదుపరిఆలయధర్మకర్తరమాకాంత్‌రెడ్డి,నిర్వాహకులు, రంగాచా ర్యులు కలసి నాట్య గురువులు బాబు బాలాజీ,కమలా బాలాజీ లతో పాటు ప్రదర్శనలిచ్చిననృత్యకళాకారులనుసన్మానించిజ్ఞాపికలు,సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగానాట్యగురువులు బాబు బాలాజీ, కమలా బాలాజీలు మాట్లాడుతూ ఇటువంటి అవకాశం తమకు రావడం ఎంతో సంతోష దాయకమన్నారు.

## పలు అంశాలపై సమీక్ష సమావేశం



**కణేకల్ ఏప్రిల్ 17 మనంన్యూస్** : మండల తహసీల్దార్ కార్యాలయం నందు అక్కడి రెవిన్యూ సిబ్బంది, బొమ్మనహాల్ మండల తహసీల్దార్, రెవిన్యూ గ్రామ స్థాయి అధికారులతో కలిసి గురువారం రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డిఓ కళ్యాణదుర్గం )వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాటర్ ట్యాక్స్ డిమాండ్ తయారు చేయుట, పిజి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంకొరకు పాటించవలసిన నియమాలు, జీఓఎంఎస్ నెం :30 మేరకు అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో 2019 సంవత్సరం కంటే ముందే నిర్మించిన ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు తీసుకున్న చర్యలు, రేషన్ కార్డు ఈ కె వై సి ప్రగతిని, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ధర్బార్ అర్జీలను, రీ సర్వే జరుగుతున్న గ్రామాల వివరాలపై సమీక్ష సమావేశం నిర్వహించి పలుఅంశాలనువివరించిసమస్య ల ను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తహసీల్దార్‌సిబ్బందికి తెలియజేసినట్టు కణేకల్ డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు.

## మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేసిన.. ముంటిమడుగు కేశవరెడ్డి

**గార్లదిన్నె ఏప్రిల్ 17 మనంన్యూస్:** మండలం కేంద్రంలోని నివాసం ఉంటున్న వారికోటి నల్లప్ప ఫిట్స్ రావడంతో హాస్పిటల్లో వెళ్లి పరామర్శించి లిశింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం వారి కుటుంబాల్లో ఒకటిగా ఉండివారి బాధలో నేను తొడగా ఉంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాండు, బాలకృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన మున్సిపల్ కమిషనర్



**గుత్తి రూరల్ ఏప్రిల్ 17 మనం న్యూస్ :** గుత్తి మున్సిపల్ కార్యాలయము నందు గురువారం 19వ తేదీ నాడు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ-వేస్ట్ కలెక్షన్ ప్రత్యేక డ్రైవ్ పై మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా ప్రత్యేక సమావేశం ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ వివరాలు వెల్లడిస్తూ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించుటకు ఆదేశించిన ఆదేశాల మేరకు 19వ తేదీనాడు శనివారం గుత్తి మునిసిపాలిటీ పరిధిలో గృహాల నుండి, హాస్పిటల్స్ నుండి, ప్రభుత్వ కార్యాలయాల నుండి, ప్రైవేట్ సంస్థల నుండి ఈ-వ్యర్థాలు సేకరణ కార్యక్రము జరుగుచున్నదిఅనిసదరు కార్యక్రమం విజయవంత అగుటకు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఈ-వ్యర్థాలు జనరేట్ చేసే సంస్థలు మరియు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేసియున్నారు. ఈ-వేస్ట్ పరిధిలోకి పనికిరాని మిక్సీలు, పనికిరాని మొబైల్స్, పాత టీవీలు, పాత రేడియోలు, పాత కరెంట్ వైర్లు, వాడని డిష్ వైర్లు, పాత మోటార్లు, స్పీకర్లు, చెడిపోయిన కంప్యూటర్లు, పాత వాషింగ్ మిషిన్లు, పాత ఏ.సి లు, పాత ఫ్యాన్లు, పాత చార్జర్లు వంటి వస్తువులను మునిసిపాలిటి వారి ద్వారాప్రత్యేకంగాఏర్పాటు చేసిన ఈ-వేస్ట్ సేకరణ వాహనానికి అందజేయు సమాచారాన్ని పట్టణ ప్రజలందరికితెలిజేయటకుఅవగాహన కార్యక్రమాలు ముమ్మరం చేయాలని తెలియ జేశారు. ఈ విషయమును పత్రికా సుముఖముగా మరియు



సామాజిక మాధ్యమాల ద్వారా 19.4.2025 నాడు నిర్వహిస్తున్న ఈ-వేస్ట్ కలెక్షన్ ప్రత్యేక డ్రైవ్ విజయవంతంఅగుటకు అందరూ భాగస్తులయ్యేలా ఈ సమాచారాన్ని ప్రకటన ద్వారా మీడియా సిబ్బందివారందరూప్రజలలోకివెళ్లేలా సహకారము అందయించాలనిఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్‌బి.జబ్బార్ మియా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యేక సమావేశం కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్‌భాషా,సీనియర్అసిస్టెంట్ నాగార్జున,హెల్త్ అసిస్టెంట్ నెట్టికళ్ళు, సచివాలయ శానిటేషన్ సెక్రెటరీలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధికి సహకరించండి..

- గ్రాంట్ల పరిధిని పెంచండి - స్థిరమైన అభివృద్ధిని సాధించేందుకు సహకరించాలి
- 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ అరవింద్‌కు జనసేన వినతి

**అనంతపురం, ఏప్రిల్ 17, మనంన్యూస్ :** రాష్ట్ర అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించే గ్రామీణ అభివృద్ధికి గ్రాంట్ ల పరిధిని పెంచి స్థిరమైన అభివృద్ధిని సాధించేందుకు సహకరించాలని అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, తిరుపతి కార్పొరేటర్ ఎస్కే బాబు, రైల్వే కోడూరు సర్పంచ్ కారుమంచి సంయుక్త కోరారు. గురువారం తిరుపతి కలెక్టరేట్ లోనిర్వహించిన16వఫైనాన్స్‌కమిషన్ సమావేశం లో టి సి వరుణ్, తిరుపతి కార్పొరేటర్ ఎస్.కె బాబు రైల్వే కోడూరు సర్పంచ్ సంయుక్త లతో కలిసి ఆయన కమిషన్ అరవింద్ కు జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు దీర్ఘకాల నిబద్ధతను ప్రదర్శిస్తూ 1959లోచట్టం ద్వారా పంచాయతీరాజ్ సంస్థలను స్థాపించిన భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానం కలిగి ఉందన్నారు. 1992 నాటి 73వ రాజ్యాంగ సవరణ గ్రామీణ స్థానిక సంస్థలను ప్రభుత్వం యొక్క మూడవ శ్రేణిగా గుర్తించిందని, మూడు దశాబ్దాల రాజ్యాంగ గుర్తింపు ఉన్నప్పటికీ గ్రామీణ స్థానిక సంస్థలు తమ చట్టబద్ధమైన విధులను నిర్వర్తించడంలో గణ నీయమైన వనరులపరిమితులను



ఎదుర్కొంటూనే ఉన్నాయ న్నారు. ఆంధ్రప్రదేశ్లో రూరల్ లోకల్ బాడీస్ ఎదుర్కొంటున్న సవాళ్లను 16వ ఆర్థిక సంఘం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆంధ్రప్రదేశ్లోని 13 జిల్లా పరిషత్ లు 2026 నాటికి 26 కు విస్తరిస్తాయని, 660 మండల ప్రజా పరిషత్తులు ఇంటర్మీడియట్ స్థాయిలో ఉన్నాయని, 13,371 గ్రామపంచాయతీలు గ్రామస్థాయిలో ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయం, పశుపోషణ, గ్రామీణ అభివృద్ధి, తాగునీరు, విద్య సాంఘిక సంక్షేమంతో సహా రాజ్యాంగంలోని షెడ్యూల్ 11 లో జాబితా చేయబడిన 10 కీలక విషయాల కోసం పి ఆర్ ఐ లకు అధికారాలను అప్పగించిందన్నారు. కావున 16వ ఆర్థిక సంఘం పలు విన్నపాలు చేసినట్లు తెలిపారు.

- గ్రాంట్ల పరిమాణాన్ని పెంచండి : పరోక్ష పన్నులను అధిగమించి ప్రత్యక్ష పన్నులు, జీఎస్టీ రాబడులు మరింత ఊపందుకోవడంతో ఈ పన్నులు మరింతగా పెరుగుతున్నందున, కేంద్ర పన్నులవిభజించదగినపూల్‌లో 6%కి సమానమైన గ్రాంట్‌లను స్థానిక సంస్థలకు సిఫార్సు చేయాలని 16వ ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేశారు. రూ.88,000 కోట్లు కోరిన నిధులు ఆంధ్రప్రదేశ్ జనాభాలో71%ఉన్నగ్రామీణ పౌరులకు అవసరమైన సేవలను అందించడంలో, కీలకమైన మౌలిక సదుపాయాలను నిర్వహించడంలో గ్రామీణ స్థానిక సంస్థలు తమ తప్పనిసరి బాధ్యతలను నిర్వర్తించగలుగుతాయి. తగిన వనరులతో గ్రామీణ స్థానిక సంస్థలకు సాధికారత కల్పించడం కేవలం రాజ్యాంగపరమైన బాధ్యత మాత్రమే కాదని, గ్రామీణ భారతదేశంలో సమ్మిళిత, స్థిరమైన అభివృద్ధినిసాధించడానికి అవసరమైన వ్యూహమని గుర్తించాలని మేము కమిషన్‌ని కోరుతున్నాము. సిఫార్సు చేసిన గ్రాంట్ల పెరుగుదల గ్రామీణ స్థానిక సంస్థలునాణ్యమైనప్రాథమికసేవలను అందించడానికి, క్లిష్టమైన మౌలిక సదుపాయాలను నిర్వహించడానికి వారి రాజ్యాంగ ఆదేశాన్ని నెరవేర్చడానికి వీలు కల్పిస్తుందన్నారు. అలాగే ఉపాధి హామీ పథకానికిఅవసరమైన సహకారం అందించాలని.. అర్బన్ లోకల్ బాడీల అభివృద్ధికి కృషి చేయాలని జనసేన పార్టీ తరపున టిసి వరుణ్ 16వ ఆర్థిక సంఘంకమిషన్‌చైర్మన్‌అరవింద్ కు విజ్ఞప్తి చేశారు.

# నగరంలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు రానివద్దు

నగర మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 17 మనంన్యూస్ :** నగరంలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు రానివద్దని,ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు.నగర పాలక సంస్థ కార్యాలయం లోని తన ఛాంబర్ లో గురువారం మేయర్ మహమ్మద్ వసీమ్ నగరం లోని సమస్యలపై, త్రాగునీటి పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నాయని త్రాగునీటి సమస్యలు రాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. లికేజీలు లేకుండా పైప్ లైన్ లను పరిశీలించాలని సూచించారు. అదే విధంగా మోటార్లు కలిపోయినా ఇబ్బంది లేకుండా స్టాండ్ బై మోటార్ ను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. స్టోరేజ్ ట్యాంక్ లో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. నీటి వృధాను అరికట్టేం దుకు ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. వేసవి ముగిసే వరకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని,నగరంలోఎక్కడానీటిసమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. బ్లూ పైప్ ల ద్వారా అన్ని ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా నగరంలో అవసరమైన ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డంపింగ్ యార్డ్ లో చెత్త ఎక్కువగా ఉందని ఎప్పుడు తరలింపు ప్రారంబిస్తారనివెంటనేప్రారంభిచాలని ఆదేశించారు. చెత్త ట్రాక్టర్లు సక్రమంగా రావడంలేదని ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయాన్నారు. మైకులు ఏర్పాచేసుకొవా లని చూచించారు. ఆరో రోడ్ లో లైట్లు వెలగడం లేదని వెంటనే చర్యలు చేపట్టాలని చూంచించారు. సమావేశంలో ఎన్ఈ చంద్రశేఖర్ ,ఈఈ షాకిర్ హుస్సేన్, నరసింహా, డిఈ సతీష్, ఏఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు అండగా ఉంటా

## మండల తెలుగుదేశం పార్టీ విస్తృత సమావేశంలో విప్ కాలావ



**డి.హిరేహాల్ ఏప్రిల్ 17 మనం న్యూస్ :** మండల పరిధిలోని సోమలాపురం గ్రామ సమీపాన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నందు మండల తెలుగుదేశం పార్టీ విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాలవకు ఘన స్వాగతం పలికారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. మండల విస్తృత సమావేశం సందర్భంగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఆయన్ను స్మరించుకున్నారు.ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో విప్ కాలవ మాట్లాడుతూ వైకాపా దోపిడీదొంగల నుంచి రాష్ట్రాన్ని రక్షించే కూటమి ఆధ్వర్యంలో ప్రజారంజ క పాలన ఏర్పాటు చేయడానికి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు రుణం తీర్చుకుంటామన్నారు.రాయదుర్గం నియోజకవర్గం ప్రజానీకం తనను ఎంతగానో ఆదరించారన్నారు. ఉమ్మడి అనంతపురం కర్నూలు జిల్లాల్లో సాటిలేని 42 వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించినందుకు ప్రతి నాయకుడికి కార్యకర్తను మీ మేలు మరువలేమన్నారు. ప్రతి సామాన్య కార్యకర్త కూడా నేరుగా నా వ్యక్తిగత గదిలోకి వచ్చి సమస్యలు చెప్పుకొని స్వేచ్ఛ ఇచ్చామన్నారు.తన కుటుంబ సభ్యులతో సమానంగా చూసుకుంటున్నారు. ఆపదలో ఉన్న ఏ ఒక్కరిని వదలన్నారు. కాస్త అటూ ఇటూ కావచ్చు ఏమో కానీ అందరికీ తప్పక న్యాయం చేస్తానని తెలియజేశారు. వైకాపా అఘాయిత్యాలకు జరగకుండా ధైర్యంగా వారి అరాచకాలను ఎదురొడ్డి పోరాడిన వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ పిలుపు అందుకున్న ప్రతి కార్యక్రమాన్ని మొట్టమొదటిగా 100% మీరే హాల్ మండల నేతలే జవాబు దారితో పూర్తి చేస్తానన్నారు ఆ అభిమానంతోనే కీలకమైన రెండు పదవులను మీ మండలానికి ఇచ్చామన్నారు మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పార్టీ 40% యువకులకు అవకాశం ఇవ్వాలన్నది నారా లోకేష్ అభిమతమన్నారు బూత్ మరియు గ్రామ మండల పార్టీ అనుబంధ కమిటీల లో ఆ విధంగా యువతకు ప్రాధాన్యత ఇచ్చేలా కమిటీలను రూపకల్పన చేయాలని సూచించారు త్వర త్వరగా కమిటీ ప్రక్రియలు పూర్తి చేయాలన్నారు ప్రతి కమిటీ కాలం పరిమితిని రెండేళ్ల అన్నారు ఆ తర్వాత పనితీరు ఆశాజనకంగా ఉంటేనే కమిటీలో కొనసాగిస్తామన్నారు రాబోయే స్థానిక ఎన్నికలలో దృష్టిలో ఉంచుకొని కమిటీలలో బలమైన సభ్యులను ఎన్నికగా జరపాలన్నారు పార్టీ నిర్ణయం మేరకు స్థానిక సంస్థల్లో పోటీ చేసే గ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీలు జడ్పీటీసీలు సభ్యులందరూ విజయభేరిని మోగించాలన్నారు అనంతరం ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి 75వ జన్మదిన సందర్భంగా నియోజకవర్గంలో 75 మంది అనాథ పిల్లలను దత్తత తీసుకోవాలని నిర్ణయించామన్నారు ఈ జన్మదినానికి మన తరపున ఆ విధంగా ఆయనకు జన్మదిన బహుమతి ఇద్దామన్నారు ప్రతి మండలంలో కనీసం 8 నుండి పదిమంది అనాథ పిల్లలను మూడవ తరగతి నుండి పదవ తరగతి మధ్యనున్న వారిని గుర్తించాలని తెలియజేశారు ఆ వివరాలు త్వరగానే అందిస్తే తదుపరి ఉన్నత విద్యలను చదివించడంతోపాటు భవిష్యత్తును వెలైనంత అందంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేద్దామని ఆయన తెలియజేశారు ఈ





కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంత్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ కాద లూరు మోహన్ రెడ్డి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు మాజీ మండల కన్వీనర్ మాకాని వెంకటేశులు సోమలాపురం ఎంపీటీసీ మండి మల్లికార్జున మాజీ మాజీ ఎంపీపీ మహాబలి దొడగట్ట రామాంజనేయులు కళ్యాం తిప్పేస్వామి సోమలాపురం నాయకులు రాజశేఖర్ గౌడ్ మొండి నాగరాజు శంకర భీమ లింగ చర్లపల్లి నాయకులు మల్లికార్జున గౌడ్ వేమిరెడ్డి రాజశేఖర్‌డి.హిరేహాల్ నాయకులు తిప్పే స్వామి శ్రీరాములు ఫోటో శ్రీ నకనికెరి వన్నూరు స్వామి దేవా రాజు మోహన్ గోపాల్ గంటా వెంకటేశులు ఓబులాపురం నాయకులు బించే బసప్ప తాయప్ప సోమన్న గౌడ బెలగల్ బసవరాజు దుర్గన్న రాజు రామీ మాజీ సర్పంచ్ సత్తప్ప గారి వెంకటేశులు పులకుర్తి నాయకులు మంజునాథ్ ప్రకాష్ హనుమంత రామన్న హిర్దేహాల్ నాయకులు దొడ్డన గౌడ మరి స్వామి నాగరాజు ఎర్రి స్వామి నాగలాపురం నాయకులు మల్లీ గౌడ నారాయణస్వామి గోవిందు తిమ్మయ్య మాజీ ఎంపిటిసి వెంకటేశులు స్టోర్ శి నా దేవేంద్ర లాలు స్వామి మురుడి చెన్న వీర వసుగుడం నాయకులు వన్నూరు స్వామి గూడెప్ప బసవ చంద్ర రాజు మలికేతి నాయకులు మరి స్వామిగౌడ సలపల్లి నాయకులు శ్రీకాంత్ రెడ్డి వన్నారెడ్డి హనుమంత్ రెడ్డి మదే న హళ్లి హనుమంతు గంగన్న జాజ ర కల్ నాయకులు గోవింద్ రెడ్డి రవి వెంకటస్వామి భీమ్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# తపాలా శాఖలో భీమా చేయండి

## - జీవితంలో నిశ్చింతంగా ఉండండి - ఎస్ఐ ఇషాక్ బాషా



**అమరాపురం,ఏప్రిల్ 17,మనంన్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరు తపాలా శాఖలో తక్కువ ప్రీమియంతో ఎక్కువ లబ్ది చేకూర్చే తపాలా భీమా చేసుకుని జీవితంలో నిశ్చింత ఉండాలని అమరాపురం ఎస్ఐ ఇషాక్ బాషా తెలిపారు. గురువారం అమరాపురం స్థానిక సబ్ పోస్టాఫీస్ లో తపాలా భీమా పట్ల అవగాహన సమావేశం నిర్వహించారు. హిందూపూర్ తపాలా కార్యాలయం శాఖ ఆధ్వర్యంలోఅమరాపురం సబ్ పోస్ట్ ఆఫీస్ నందు ఈరోజు భీమా పాలసీ లబ్దిదారుల కుటుంబానికి రూ 10 లక్షల ప్రమాద భీమా చెక్కును అందజేసినట్లు అమరాపురం ఎస్ పి ఎం రాజశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎస్ఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపోస్టల్ సూపరెంటెంట్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు అమరా పురం సబ్ పోస్ట్ ఆఫీస్ నందు తపాలా భీమా పాలసీలు వాటి పట్ల ప్రయోజ నాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు.పోస్టల్ డిపార్టెంట్ ద్వారా మడివాలప్ప అనే వ్యక్తిరూ10లక్షలప్రమాద భీమా కేవలం రూ 550 ప్రీమియం సంవత్సరానికి చెల్లిస్తూపాలసీతీసుకోవడంజరిగినదన్నారు.ప్రమాదవశాత్తుఅయన పాముకాటుకు గురై అతను మరణించడంతో అతనికి పోస్ట్ ఆఫీస్, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు(ఐ పి పి బి) ద్వారా రూ 10 లక్షల ప్రమాద భీమా చెక్కును ఎస్ ఐ చేతులమీదుగా నామినికి పంపిణి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అమరాపురం ఎంఈఓ టి. రాఘవయ్య, మడకశిర ఐ పి ఓ జిలాన్ భాషా, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ మురళి, డిఓపి ఎల్ఐ మూర్తి,తదితరులు, తపాలా శాఖ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం



**తనకల్లు,ఏప్రిల్ 17 మనం న్యూస్:** ఈతోడు గ్రామంలో అంగన్వాడి కార్యకర్త రామాంజులమ్మ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ సూపర్వై జర్ జయమ్మ పర్యవేక్షణలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమం చాలా విజయవం తంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బాలింతలకు గర్భవ తులకు కిషోర్ బాలికలకు చిన్న పిల్లలకు సిడిపిఓ జయంతి మేడం సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ ఏఎన్ఎం సిడిపిఓ సూపర్వైజర్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# పేద ప్రజలకు కష్టాలను తీర్చడమే నా ముఖ్య కర్తవ్యం

## మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన బత్తల హరిప్రసాద్



**కదిరి, ఏప్రిల్ 17(మనంన్యూస్):** కదిరి నియోజకవర్గం కదిరి పట్టణంలోని కుమ్మరవాండ్లపల్లి నందు గురువారం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో ప్రజలకు దాహార్తిని తీర్చాలనే దృఢ సంకల్పంతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను డాక్టర్. బత్తల హరిప్రసాద్ , వైసిపి రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు,వారి సొంత నిధులతో కుమ్మరవాండ్ల పల్లి నందు ప్రజలకు ఉచిత మంచి నీటి ప్లాంట్ మరియు వాటర్ క్యాన్స్ వారి తల్లితండ్రులు చే. ప్రారంభించి ప్రజలకు ఉచితంగా ఇవ్వడం జరిగినది.డాక్టర్ బత్తల హరిప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఉన్నా లేకున్నా ఎప్పుడు ప్రజల మధ్యనే ఉంటానని వారి కష్టాలలో నా వంతు సహాయన్ని యల్లపుడు అందచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ,ఎంపీపీ. వైస్ అదినారాయణ, కన్వీనర్ మణికంఠ నాయక్,యేసు, కౌన్సిలర్ షబ్బీర్, కాంట్రాక్టర్ బాబా, జాకీర్ భాయ్, నజీర్, నాయుడు బావాజీ, తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**అనంతపురం, ఏప్రిల్ 17 మనంన్యూస్ :** కరవుకు నిలయమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంతో మంది నిరుద్యోగులు ఉన్నారని, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని రాయలసీమ దళిత సేన సత్యసాయి జిల్లా అధ్యక్షులు మంగళమడక శంకర్ పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కరవు జిల్లాలో ఎంతో మంది తల్లిదండ్రులు ఓ పూట పస్తులుండి తమ పిల్లలను వ్యయప్రయాసాలకోర్చి చదివించారన్నారు. కానీ నేడు ఆ యువత ఉద్యోగాల్లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీజీ, ఎంఏ, డిగ్రీలు.. ఉన్నతవిద్యచదువుకునిఉద్యోగాలఅవకాశాలులేకనిరుద్యోగులుగా జీవిస్తున్నారు. ఉన్నతవిద్యచదివిపెయింటర్స్‌గా,కూలీలుగా,ఆటోడ్రైవర్లుగా మారుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న ఆశలు అడియాశలుగా మారుతున్నా యన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఉమ్మడి జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనిఆయనకోరారు.రాయలసీమదళిత సేన నాయకులు పాల్గొన్నారు.



# ఇంటి పట్టాల కోసం స్థల సేకరణను వేగవంతం చేయండి

## ఇంటి పట్టాలు ఇచ్చేందుకు లబ్ధిదారులను గుర్తించండి ▪ హౌసింగ్, రెవెన్యూ అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

**అనంతపురం ఏప్రిల్ 17 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం రూరల్ మండల పరిధిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు స్థల సేకరణను వేగవంతం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం రూరల్ మండల తహసీల్దార్ మోహన్ కుమార్ తో పాటు హౌసింగ్ డీఈతో ఆమె తన క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. రూరల్ మండల పరిధిలో ఇళ్ల స్థలాలు లేని వారు ఎంత మంది ఉన్నారు, వారికి ఎంత మేర స్థలం అవసరం అన్నది ఆరా తీశారు. అయితే గతంలో పలు హౌసింగ్ లేఅవుట్లలో కొందరు ఎలాంటి అర్హత లేకున్నా.. స్థానికంగా లేకున్నా ఇళ్ల పట్టాలు తీసుకున్నారన్నారు. వారిలో కొందరు ఇంటి నిర్మాణాలు చేపట్టలేదని ఎమ్మెల్యే సునీత దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. అలాంటి వాటిని గుర్తించి ఇళ్ల పట్టాలు రద్దు చేస్తామన్నారు. దీంతో పాటు పలు గ్రామాల పరిధిలో మొత్తం 30ఎకరాల వరకు సేకరించినట్టు వివరించారు. గత ప్రభుత్వంలో స్థల సేకరణ చేసి.. వివాదాల్లో ఉన్న వాటిని కూడా క్లియర్ చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. ఇంకా ఎంత మేర సేకరణకు అవకాశం ఉందన్నది చూడాలన్నారు. ఈ ప్రక్రి



యను వేగవంతం చేయాలని ఆదేశించారు. త్వరలోనే ప్రభుత్వం ఇళ్ల పట్టాలను మంజూరు చేస్తుందన్నారు. అందుకు అనుగుణంగా స్థలం ఉండాలన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి తమ ప్రభుత్వం ఇళ్ల పట్టాతో పాటు ఇళ్లు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## వైయస్సార్ సిపి నాయకులు ఇబ్రహీం సాబ్ పార్థివ దేహానికి నివాళులు

మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్




**గోరంట్ల ఏప్రిల్ 17 మనం న్యూస్ :** గోరంట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, వైయస్సార్సీపి నాయకులు ఖాన్ బ్రదర్ తండ్రి ఇబ్రహీం ఖాన్ అనారోగ్య కారణంగా గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, శ్రీ సత్య సాయి జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ గోరంట్ల మండల వైయస్సార్సీపి నాయకులతో కలసి వారి స్వగృహం చేరుకొని వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ఇబ్రహీం ఖాన్ పార్దివ దేహానికి నివాళులు అర్పించారు..



## ఏపీ ఉద్యానవన శాఖ,మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సబ్సిడీతో డ్రిప్ సిగ్నెట్ మంజూరు

**గోరంట్ల ఏప్రిల్ 7 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యాన శాఖ ఆంధ్ర ప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా డ్రిప్పు మరియు స్ప్రింక్లర్స్ సన్న చిన్నగా రైతులకు ప్రభుత్వము సబ్సిడీ పైన సరఫరా చేస్తున్నారు. ఐదు ఎకరాల వరకు 90శాతం సబ్సిడీతో అదే విధంగా 10 ఎకరాలు పైగా ఉన్న రైతులకు 2024- 25 సంవత్సరం లో సత్యసాయి జిల్లాలో 12,44 హెక్టార్లతో రైతులకు సౌకర్యం కల్పిస్తున్నారు.అందులో భాగంగానే గోరంట్ల పట్టణానికి చెందిన షేక్ అజమతుల్లా అనే రైతుకు 3ఎకరాల 70 సెంట్లకు 90శాతం సబ్సిడీతో మంజూరు చేశారు. అందులో భాగంగా గురువారం ప్రాజెక్టు డైరెక్టర్ ఏపీఎంఐపి సుదర్శన్ .మరియు రైతుల మరియు కంపెనీ ప్రతినిధి నాగరాజు డ్రిప్పు మరియు తోటను సందర్శించి ఈ డ్రిప్పు సిగ్నెట్ కంపెనీ ద్వారా ఇచ్చారు. కాబట్టి మన జిల్లాలోని రైతులు అందరూ రైతులు మరియు పెద్ద రైతులు డ్రిప్పులను ఉపయోగించుకోవాలని వారు తెలిపారు



## నేటి నుండి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లా పర్యటన

**ధర్మవరం ఏప్రిల్ 18 మనంన్యూస్** : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించనున్నారు.ఉదయం 10:00 గంటలకు మడకశిరలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు క్యాంపు కార్యాలయం, సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొంటారు.మధ్యాహ్నం 12:25 నిమిషాలకు ధర్మవరంలోని పోలా కళ్యాణమండపంలో ఏపీ బీసీ సంఘం అధ్యక్షురాలిగా నియమితులైన ఎస్. జయశ్రీ అభినందన సభలో పాల్గొంటారు.మధ్యాహ్నం 2:30 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.మధ్యాహ్నం 3:30 గంటలకు ఎన్డీఏ కార్యాలయంలో శ్రీ లలిత నాట్య కళానికేతన్ శిష్యులను సన్మానిస్తారు.

# గ్రీవెన్స్‌కు ప్రతి ఒక్క శాఖ అధికారులు హాజరు కావాలి

- ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల వారి గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి
- అధికారులు అందరూ ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్‌కు తప్పకుండా హాజరు కావాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 17 మనంన్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో గురువారం సాంఘిక మరియు గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూలు తెగల వర్గాల వారి నుండి ఫిర్యాదుల సేకరణకు నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అర్జీలను స్వీకరిం చారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జగదీష్, డిఆర్ఓ ఏ.మలోల, అడిషనల్ ఎస్పీ డివి రమణమూర్తి, డిప్యూటీకలెక్టర్‌రామ్మోహన్,ఆర్డీవోకేశవ నాయుడు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ జయంతిరామ్ జయంతి సందర్భంగా ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల వారి గ్రీవెన్స్ ను ఏర్పాటుచేయాలనికొంతమందిసంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు కోరడం జరిగిందని, దానిని దృష్టిలో ఉంచుకొని ఈరోజు ఏర్పాటు చేయడం జరిగిందని, గత ఆగస్టు మాసంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల వారి గ్రీవెన్స్ వచ్చిన అర్జీలు పరిష్కరిం చబడ్డాయని, ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి 238 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించే రోజున ప్రతి ఒక్క జిల్లా అధికారి తప్పకుండా హాజరు కావాల్సిందిగా ఆదేశించారు. అంతేకాకుండా మీ వద్దకు వచ్చిన అర్జీలు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా ఉండాలన్నారు. వీరే కాకుండా మహిళలు వికలాంగులు, గిరిజనులు మీ దగ్గరికి వచ్చే అర్జీదారు చాలా దూరం నుండి చాలా ఇబ్బందులు పడి మీ వద్దకు వస్తే వారు చెప్పే విషయాన్ని ఓపికతో విని పరిష్కార మార్గాన్ని చూపాలన్నారు. జిల్లా అధికారి వద్దకు వెళ్లిన సమస్య పరిష్కారం అవుతుందని అర్జీదారునికి భరోసా కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఎల్డిఎం నర్సింగరావు, డిటిడబ్ల్యూవో రామాంజ నేయులు, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, డిఈఓ ప్రసాద్ బాబు, డిటిసి వీర్రాజు, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెం డెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి వినోద్, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డ్వామా పిడి సలిం భాష, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, డిఎం సివిల్ సప్లై అధికారి రమేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఎస్డిఎస్పిడి నాగమణి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయాశాఖలజిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్సిపి నాయకులు ఇబ్రహీం ఖాన్ మృతికి సంతాపం



**గోరంట్ల ఏప్రిల్ 17 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆయుబ్ ఖాన్, యునుస్ ఖాన్,(ఖాన్ బ్రదర్స్) తండ్రి ఇబ్రహీం ఖాన్ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, వైయస్సార్సీపీ సీఏసికమిటీ సభ్యులు మాలగుండ్ల శంకరనారా యణ వైయస్సార్సిపి తన అనుచర వర్గంతో ఖాన్ బ్రదర్స్ స్వగృహం వద్దకు వెళ్లి ఇబ్రహీం ఖాన్ మృత దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉద్యోగ భద్రత కల్పించండి

**ఓడి చెరువు, ఏప్రిల్ 17, మనంన్యూస్ :** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులకుఉద్యోగ భద్రత కల్పించాలని మండలంలోని ఉపాధిహామీ క్షేత్ర స్థాయి సహాయకులు గురువారం ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ కువినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల క్షేత్ర స్థాయి సహాయక అధ్యక్షుడురామాంజినేయులు,ప్రధానకార్యదర్శిఉత్తప్ప మాట్లాడుతూ రాష్ట్రక్షేత్ర స్థాయి సహాయకుల యూనియన్ పిలుపు మేరకు ఎంపీడీవో కు వినతిపత్రం అందచేసినట్లుచెప్పారు. 2019లోప్రభుత్వంలోమంత్రినారాలోకేష్ ఉపాధిహామీ సిబ్బందికి వేతనాలు పెంచడం జరిగిందని, గత ఐదేళ్ళ నుంచి పెరిగిన నిత్యావసరవస్తువులుధరలు,కనీసదినసరివేతనంతదితరఅంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం క్షేత్ర సహాయకులపై దయచూపవలేనని కోరారు.



## ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదంపై కూటమి నేతలకు మాదిగల పాలాభిషేకం



**గోరంట్ల, ఏప్రిల్ 17 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణం లోని టిడిపి కార్యాలయం వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ చిత్రపటాలకు మాదిగ నేతలు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో సురేష్ మాదిగ, బూదిలి రామచంద్ర, లక్ష్మీపతి మాదిగ, నరసింహులు, గుమ్మయ్య గారి పల్లి రమేష్ మాదిగ, నరసింహులు, కసిరెడ్డిపల్లి గంగాధర్, వెంకటరాముడు, అప్పయ్య, రామాంజనేయులు, సోము తదితరులు పాల్గొన్నారు.

## మధూడి గ్రామంలో మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి స్థల పరిశీలన

మండల టిడిపి నాయకులు

**అగళి, ఏప్రిల్ 17 మనం న్యూస్** : మండల పరిధిలోని మధూడి గ్రామం నందు ఎస్సీ కాలనీ వాసుల దాహార్తి తీర్చడంకోసం ప్రభుత్వం 40,000లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్ ను మంజూరు చేసింది. ట్యాంక్ నిర్మాణం కోసం గ్రామంలో గురువారం మండల టిడిపి నాయకులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు అగళి మండల జడ్పిటిసి ఉమేష్, తాలూకా బిసి సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, మడకశిర మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ శిల్ప కెంచప్ప యాదవ్, తదితరులు పాల్గొన్నారు



# మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

మండల టీడీపీ అధ్యక్షులు కుమారస్వామి



**అగళి, ఏప్రిల్ 17 మనం న్యూస్ :** అగళి మండలంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్,గొట్టిపాటి రవికుమార్, సవితమ్మ, సత్యకుమార్,ఎంపీ పార్థసారధి పర్యటనను విజయ వంతం చేయాలని అగళి మండల టీడీపీ అధ్యక్షులు కుమారస్వామి ఓ ప్రకటన లో తెలిపారు. మండల పరిధిలో గల ఇనగలూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటైన 33/11కెవి సబ్‌స్టేషన్‌నునేడు (శుక్రవారం)మధ్యాహ్నం12గంటలకు ప్రారంభి స్తారని అన్నారు. మడకశిరశాససభ్యులు ఎమ్.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీగుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి మండల కూటమి నాయకులు,తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



గోరంట్ల ఏప్రిల్ 17 మనం న్యూస్ : భవిత ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విరాళధాతఆనందిత్ ఇన్ఫోటెక్ అందించిన కొన్ని వస్తువులునాసిన్ అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తున్న శ్రీధర్ గోరంట్ల పట్టణంలోని జిల్లాపరిషత్ బాలకు ఉన్నత పాఠశాలకు 16 వీల్కమల్ ఛైర్స్, 3 ఇన్వెర్టర్లు ఒక హెచ్పి ప్రింటర్ ను డొనేట్ ( వితరణ )చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాఠశాల తరపున పూలమాలతో సత్కరించి చాలువతో ఘనంగా సన్మానించారు

# సమన్వయంతో పని చేసి జిల్లాలో గంజాయి వినియోగించే కంజ్యూమర్స్‌ను గుర్తిద్దాం

జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో వివిధ ప్రభుత్వ శాఖలు, ఎన్జీవోలతో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి సమావేశం



**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 17 మనంన్యూస్ :** సమన్వయంతో పని చేసి జిల్లాలో గంజాయి వినియోగించే కంజ్యూమర్స్ ను గుర్తిద్దామని అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి సూచించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి రవాణా నిరోధానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. పోలీస్, ఎక్సైజ్, జిల్లా ఈగల్ సెల్, విద్యాశాఖ, గ్రామ వార్డు సెక్రెటరీ, తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి గంజాయి, తదితర మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన కంజ్యూమర్స్ కోసం డోర్‌టు డోర్ సర్వే చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం....మాదక ద్రవ్యాల సమాచారం సేకరించడానికి తయారు చేసిన 1972 టోల్ ఫ్రీ నంబర్ ప్రచార పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ, జిల్లా జైలు, డ్రగ్స్, ఎక్సైజ్ , తదితర ప్రభుత్వ విభాగాల అధికారులతో పాటు వివిధ స్వచ్ఛంధసంస్థలప్రతినిధులు, సిఐలుహరినాథ్, వెంకటేష్ నాయక్, జయపాల్ రెడ్డి, జిల్లా ఈగల్ సెల్ ఆర్ఎస్ఐ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది కోసం హెల్మెట్,డీహైడ్రేషన్ బ్యాంకును ప్రారంభించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్




**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 17 మనంన్యూస్ :** ఇందులో భాగంగా స్థానిక మహిళా పోలీసు స్టేషన్లో సదరు పోలీసు స్టేషన్ మరియు త్రీటౌన్ పోలీసు స్టేషన్ సిబ్బంది కోసం 24 హెల్మెట్లు, సుమారు 300 సర్జికల్ క్యాప్స్ ఫ్రిడ్జి, కూల్ వాటర్, ఎలెక్ట్రోలైట్, గ్లూకోజ్ బాటిళ్లు వితరణగా అందజేసిన అనంతపురం డిస్కవరీ నిర్వాహకులు అనిల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ అనంతపురం అర్బన్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్లలో హెల్మెట్ బ్యాంకులతో పాటు వేసవిని దృష్టిలో ఉంచుకుని ఫ్రిడ్జిలు, 15 నుండి 18 వేల కూల్ వాటర్, ఎలెక్ట్రోలైట్, గ్లూకోజ్ బాటిళ్లు అందజేసేలా డిస్కవరీ అనంతపురం వారు ముందుకు రావడం ముదావహమని పేర్కొన్న జిల్లా ఎస్పీ రోడ్డు ప్రమాదాల నియంత్రణలో హెల్మెట్ ధరింపు కీలకమని ఎన్ఫోర్స్మెంటు వర్క్ నిర్వహించే పోలీసులు ప్రజల్లో అవగాహన తెస్తున్నారని... పోలీసులు చేస్తున్న కృషికి స్వచ్ఛంధ సంస్థలు గుర్తించి వితరణగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామన్నారు.పోలీసు సిబ్బంది వివిధ విధుల నిమిత్తం పోలీసు స్టేషన్ నుండి బయటికెళ్లేటప్పుడు ఈ హెల్మెట్లను ధరించడం కోసం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో ఈ బ్యాంకులను ఏర్పాటు చేయడమైంద న్నారు.అదేవిధంగా వేసవిలో పోలీసు సిబ్బంది డీహైడ్రేషన్ కు గురి కాకుండా చల్లని నీరు తాగడం గ్లూకోజ్, లెమన్ జ్యూస్ సేవించేందుకు ఫ్రిడ్జిఉపయోగ పడుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో డిస్కవరీ అనంతపురం నిర్వాహకులు అనిల్ కుమార్, డీఎస్పీలు మహబూబ్ బాషా, శ్రీనివాసరావు, సి.ఐ లు శాంతిలాల్, వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు




# మృతదేహానికి నివాళులు అర్పించిన వైస్సార్సీపీ మడకశిర సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప



**అగళి,ఏప్రిల్ 17మనంన్యూస్:** అగళి మండలం మదుడి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు లక్ష్మన్న వీరభద్రప్ప కుమారుడు కర్ణాటక రాష్ట్రం హాసన పట్టణంలో మను అనే వారి బేకరీ అంగడిలో పని చేసుకుంటూ ఉండేవాడు.అతను తనస్వగ్రామమైన మధుడి గ్రామానికి తిరిగి ప్రయాణిస్తూ వస్తుండగా ప్రమాదవశాత్తు బైక్ నుండి కిందపడి మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకొన్న మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప మృతుని స్వగ్రామమైన మదుడిగ్రామానికివెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో బేకరీ ఓనర్ మను,సర్పంచ్ శివకుమార్, వైస్ ఎంపీపీ విమల సదానంద ఆరాధ్య,చంద్రప్ప సూర్యనారాయణ రెడ్డి, సీనప్ప, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ గౌస్ లాజంకు ఘన సన్మానం

**ఓడి చెరువు, ఏప్రిల్ 17, మనం న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కట్టుబడి గౌస్ లాజమ్‌ని ఉపాధ్యాయులుఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట చలమయ్య మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు ఉపాధ్యాయ సంఘంలో కొనసాగుతూ ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న నాయకుడని కొనియాడారు. ఉపాధ్యాయులకు తలలో నాలుకగా ఉంటూ వారి మనసుల్లో సుస్థిరమైన స్థానం సంపాదించారని,



వారి సేవలకు గుర్తుగా అరుదైన అవకాశం లభించిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉపాధ్యాయ లోకం కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ కట్టుబడి గౌస్ లాజమ్ మాట్లాడుతూ డిటిఎఫ్ రాష్ట్ర సంఘం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఫ్యాప్టో సభ్య సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల సహకారంతో పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయులసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి అన్ని విధాల కృషి చేస్తానని, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు రాజీలేని పోరాటం చేసి వాటి సాధనే ధ్యేయంగా అకుంఠిత దీక్షతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్,టోపివలి, సుధాకర్ పుట్టా, సోమశేఖర్ నాయక్, నరసింహులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ

**ఓడిచెరువు, ఏప్రిల్ 17, మనంన్యూస్ :** మండలంలోని బలిజపల్లి ప్రాథమిక ప్రాథమిక పాఠశాలలో సరస్వతి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యా సంవత్సరం ముగింపు కార్యక్రమంలో భాగంగా పిల్లలు సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి కాయ కర్పూరం సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గౌస్ లాజమ్, తంగేడు కుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట చలమయ్య, గొల్లవారిపల్లె ప్రధానోపాధ్యాయులు గణేష్, పుట్టా సుధాకర్, సిఆర్పి నరసింహులు, బలిజ పల్లి అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఎస్ అరుణమ్మ, బోధనేతర సిబ్బంది విమల, లక్ష్మీనరసమ్మ, నరేష్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# ఆర్డిటి సంస్థ సేవలకు స్పందించి సాయం అందించిన దాతలు



**అగళి, ఏప్రిల్ 17 మనంన్యూస్ :** రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఫాదర్ ఫెర్రర్ 105 వ జయంతి సందర్భంగా ఆర్డిటి సంస్థ పేదవారికి చేస్తున్న సేవలకు స్పందించి మండల కేంద్రంలో స్పందించు సాయమందించు కార్యక్రమంలో భాగంగా మండల జడ్పిటిసి ప్రోత్సాహంతో సేకరించిన 8,500 రూపాయలు ఆర్డిటి మడకశిర రీజియన్ రొళ్ళ ఏరియా టీమ్ లీడర్ ఓబులేసు కు జడ్పిటిసి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయ ంతి సందర్భంగా పేదలకు సేవా కార్యక్రమాల నిమిత్తం ఇండియా ఫర్ ఇండియా కార్యక్రమంలో తల్లిదండ్రులు లేని పిల్లల చదువుకు అలాగే తలసీమియా వ్యాధి ఉన్నవారికి వైద్యం ఖర్చులకు రక్తమార్పిడి తదితర సేవా కార్యక్రమాల కోసం ఆర్డిటిసంస్థతరపునఖర్చుచేస్తామని తెలియ జేశారు. అలాగే ఆర్డిటి సంస్థ సీఓ గా విధులు నిర్వహిస్తున్న నాగమణి మాట్లాడుతూ స్వర్గీయ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, ఉమ్మడి అనంతపురం జిల్లాలో సంస్థను స్థాపించి పేద ప్రజలకు ఎన్నో రకాల సేవలు అందించిన నిత్య శ్రామికులని కొనియాడుతూ ఆయన మరణం జిల్లా ప్రజలకు తీరనిలోటని ఆవేదన చెందారు. అనంతరం ఆర్ డిటి సంస్థ గురించి అలాగే సంస్థ చేస్తున్న సేవల గురించి వివరించారు. మంచి మనసుతో ఆర్థిక సాయం ఫణికుమార్ తనయుడు 5 వేలు రూపాయలు, జడ్పిటిసి ఉమేష్ 2 వేలు రూపాయలు, టిడిపి మండల కన్వీనర్ కుమారస్వామి 1000 రూపాయలు,శ్రీనివాస్ 500 రూపాయలు,ఒకేసారి అందించారని అలాగే మండలంలోని గ్రామాలలో అనేకమంది సహాయం అందించారని తెలియ చేసారు.ఈ సహాయం అందించిన దాతలందరికీ ఆర్డిటి సంస్థ తరపున ఏరియాటీంలీడర్ ఓబులేసు,కోఆర్డినేటర్ నాగమణి అభినందనలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.



# నాటు సారా స్థావరాన్ని ధ్వంసం చేసిన ఎక్సైజ్ అధికారులు



**తనకళ్ళ, ఏప్రిల్ 17 (మనంన్యూస్):**అనంతపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగ మద్దయ్య ఆదేశాల మేరకు గురువారం డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ శ్గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో నవోదయం 2.0 లో భాగంగా నల్లచెరువు మండలం లోని బాలేపల్లి తండా లో అనంతపురం ఎన్ఫోర్స్మెంట్, పుట్టపర్తి ఈ ఎస్టీ ఎఫ్ టీం, తనకల్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ టీం సంయుక్తగా దాడులను నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో 250 లీటర్లు బెల్లం ఊట ను ద్వంసం చేయడం జరిగింది. ఈ దాడులలో మారుతి రావు, హరి కృష్ణ, శ్రీమతి సునంద ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్స్ , తిప్పే స్వామి, జీలనీ బాషా, సత్యనారాయణ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువకు గండి



**సోమందేపల్లి టౌన్.ఏప్రిల్ 17 మనంన్యూస్** : మండల కేంద్రంలోని నక్కలగుట్ట సమీపంలో హంద్రీనీవా కాలువకు గురువారం ఉదయం గండి పడింది. కాలువ నీరు చాకర్లపల్లి చెరువు పంట పొలాలలోకి వెళ్తోంది. పంటలు చేతికందే సమయంలో కాలువ నీరు పొలాలలోకి చేరి తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఇటీవల తరచూ గండ్లు పడుతున్నాయని అధికారులు దృష్టి సాధించి చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ రమేష్ బాబు తెగిపోయిన కాలువను పరిశీలించారు. సమాచారాన్ని వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేశారు. కాలువలో నీరు అధికంగా ప్రవహించడంతో ఎవరూ అక్కడికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

# జూదరులు అరెస్ట్..

– 60,100, రూపాయలు నగదు స్వాధీనం

**పుట్టపర్తి ఏప్రిల్ 17 మనంన్యూస్** : పుట్టపర్తి మండల పరిధిలోని కోవెలగుట్ట పల్లి సమీపంలోని పొలాల్లో గురువారం పేకాట ఆడుతున్న ఏడుగురు ను పుట్టపర్తి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు గురువారం ఉదయం పుట్టపర్తి రూరల్ ఎస్సై లింగన్న ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా , గ్రామంలోని గంగమ్మ గుడి వెనుక వైపు గుట్టలో జూదం ఆడుతున్నారనే సమాచారంతో రూరల్ ఎస్సై లింగన్న తన సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరం పై దాడులు నిర్వహించారు. ఇందులో, 7, గురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ ,60,100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై లింగన్న తెలిపారు. జూదరులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



# జిల్లాలో విస్తృతంగా వాహనాల తనిఖీలు

– అసాంఘిక కార్యకలాపాలు అనిచివేసే దిశగా చర్యలు చేపడుతున్న శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు – నేర నియంత్రణ కు పటిష్ట చర్యలు





**పుట్టపర్తి ఏప్రిల్ 17 మనంన్యూస్** : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం జిల్లాలోని అన్ని ఎస్డిపిఓ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీసులు, విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా జిల్లాలో రూపుమాపే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టడం జరగుతుంది. జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టి ట్రాఫిక్ నియమాలు,రోడ్డు భద్రత నియమాలు పై అవగాహన కల్పిస్తున్నారు. పాత నేరస్తులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఓపెన్ డ్రింకింగ్, నేరాలకు పాల్పడుతున్న వారిపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టారు. జిల్లాలో ఉన్న ప్రధాన చెక్ పోస్టుల వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టి అక్రమ రవాణాకు, గంజాయి, మద్యం, మత్తు పదార్థాలు అక్రమ రవాణా అరికట్టే దిశగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తున్నారు.ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు .కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు.సెల్ ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, పరిమితికి మించి అతివేగంగా వాహనాలు నడపరాదని, సూచించారు.రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలు, సరైన వాహన రికార్డులు లేని వారికి పోలీసులు జరిమానాలు విధించారు జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే విధంగా శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు చర్యలు చేపట్టారు.

# పంటనష్టంపై సమగ్ర నివేదిక పంపండి

– వ్యవసాయ అధికారులను ఆదేశించిన కాలవ



**రాయదుర్గం ఏప్రిల్ 17 మనంన్యూస్:** అగ్నిప్రమాదంలో పంట నష్టపోయిన రాయదుర్గం రూరల్ కదిరంపల్లి రైతు కుమారస్వామిని ప్రభుత్వం తరపున ఆదుకొంటామని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. పంటనష్టంపై వివరాలు సేకరించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపాలని వ్యవసాయ అధికారులను ఆయన ఆదేశించారు. రాయదుర్గం మండలం కదరంపల్లి గ్రామానికి చెందిన రైతు గొల్ల కుమార్ స్వామి 9 ఎకరాల్లోసాగుచేసినమొక్కజొన్నతోటకు గురువారంగుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. పంట కోత దశలో నిప్పు అంటించటంతో దాదాపు 5 ఎకరాల్లోపంట పూర్తిగా అగ్నికి ఆహుతైంది. స్థానికులు గమనించి అగ్నిమాక శాఖ అధికా రులకు తెలుపగా వారివచ్చి మంటలను అదుపు చేశారు. ఈలోగానే చాలా వరకు పంట కాలిపో యింది. విషయం తెలుసుకున్న రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు. రైతు చేతికొచ్చిన పంట కళ్ళముందే కాలిపోవడం ఎంతగానో కలచి వేసిందన్నారు.రైతు ఆందోళనచెందాల్సినఅవసరంలేదని, తప్పక పరిహారం అందేలా కృషి చెస్తానని భరోసా ఇచ్చారు

# పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలను పాటించాలి

– ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలను తీసుకోవాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 17 మనంన్యూస్** : జిల్లాలోని అన్ని పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలను పాటించాలని, ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ మీటింగ్ మరియు డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ సేఫ్టీ కమిటీ మీటింగ్ లను జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలలో భద్రత అనేది చాలా ముఖ్యమైనదన్నారు. జిల్లాలో ఆఫ్ సైట్ కెమికల్ ఎమర్జెన్సీ ( ఆఫ్– సైట్ కెమికల్ ఎమర్జెన్సీ ) ఏర్పడినపుడు దానిని సమర్థవంతంగా అదుపు చేయడానికి, ప్రజలకు పర్యావరణానికి ఎటువంటి నష్టం జరుగకుండా ఉండేం దుకు కావలసిన ఆఫ్ సైట్ అత్యవసర ప్రణాళికని రూపొందించాలన్నారు. ఆఫ్ సైట్ అత్యవసర ప్రణాళిక ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి మోక్ డ్రిల్స్ ను నిర్వహించాలని అధికారులను మరియు పరిశ్రమల యజమాన్యాలను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ సేఫ్టీ కమిటీ మీటింగ్ ను ఏర్పాటు చేయాలని ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు. ఆయా పరిశ్రమలలో ప్రమాదకర రసాయనలపై కార్మికులకు అవగాహన కల్పించాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా భద్రతపై ప్రతి ఒక్క కార్మికునికి తెలియజేయాలన్నారు. పరిశ్రమలలో మోక్ డ్రిల్ జరిగిందా లేదా అనేది పరిశీలించాలని, పరిశ్రమలను అధికారులు ఎప్పుడు తనిఖీ చేశారు, ఇండస్ట్రీ సేఫ్టీ ఆడిట్ ఎప్పుడు చేశారు, అనేదానిపై ట్రాక్ ఎక్సెల్ షీట్ అందజేయాలన్నారు. ఫ్యాక్టరీస్ యాక్ట్ కింద రాని పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. పరిశ్రమలలో రసాయనాలు లీక్ అయితే సంబంధిత పోలీస్ స్టేషన్‌కి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్‌కి, ఎస్డిఆర్ఎఫ్ సెల్, తదితరులకు సమాచారం వచ్చేలా ఎస్ఎంఎస్ అలెర్ట్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ, కెమికల్ ఫ్యాక్టరీస్ కార్యనిర్వాహకులు, భద్రతా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మహల్‌లో 19న మెగా రక్తదాన శిబిరం



**గోరంట్ల, ఏప్రిల్ 17 మనం న్యూస్** : అత్యవసర సమయంలో రక్తం దొరకక ఎంతో మంది తమ ప్రాణాలను వదులుతున్నారు, కావున రక్తం అవసరం దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని గోరంట్ల శ్రీ ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎన్ బలరాం గుప్తా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేయబడిన వెంకట లక్ష్మమ్మ, నూకల ఈశ్వరయ్య చారిటబుల్ ట్రస్ట్ వారి ఆర్థిక సహాయంతో శనివారం 19- 4 -2025 వ తేదీన శనివారం శ్రీ సత్య సాయి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బలరాం గుప్త తెలిపారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ హాజరవుతున్నారన్నారు, కావున ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కండి, రక్తదానం ఇచ్చేవారు ప్రతి ఒక్కరు ఉదయం 8:30 నిమిషాలకు గోరంట్ల పట్టణంలోని శ్రీ వాసవి మహల్ కు రావాలని వారు తెలిపారు, రక్తదానం చేయదలచిన వారు వారు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు గౌరీ శంకర్ 9440 497266, మణికంఠ 9949206042, తిరుపాల్ 9949337849, శివ ప్రకాష్ సాయి శ్రీకర్ మెడికల్ స్టోర్ 9490894 601లను సంప్రదించి పేరు నమోదు చేసుకోవాల్సిందిగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బలరాం గుప్తా మరియు కమిటీ సభ్యులు కోరారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బలరాం గుప్తా, కార్యదర్శి నందగోపాల్, మణికంఠ, తిరుపాల్, శివ ప్రకాష్ సాయి శ్రీకర్ మెడికల్ స్టోర్, ప్రసాద్, సుకుమార్ గుప్తా , మంజునాథ్,విజయ్‌కుమార్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు మీదకు వచ్చిన ఆహార భద్రత శాఖ..!

- నిబంధనలు, నాణ్యత ప్రమాణాలకు తూట్లు.. బాసటగా అధికారులు
- ప్రమాదంలో ప్రజారోగ్యం, అధికారుల నిర్లక్ష్యంతో రెచ్చిపోతున్న నిర్వాహకులు..








**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 17 మనం న్యూస్** : కంచె కొన భాగం చేనులో పంటకు కీడు చేసెను అన్న చందంగా ఆహార భద్రత శాఖ అధికారుల వైఖరి నెలకొంది. వివరాలు ఇలా.. ఉమ్మడి అనంతపురం జిల్లా లో ఆహార భద్రత శాఖ నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు ప్రత్యక్షంగా క్షీణించి ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్న అధికారులకు అవేవీ పట్టవన్నట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఉదాహరణకు మయన్ డాట్ డేట్స్ పేరుతో ఆహార భద్రత శాఖ నిబంధనలు పొందినట్టు కొన్ని సంవత్సరాల నుండి ఇతర ప్రాంతాల నుండి ఖర్జూర పండును దిగుమతి చేసుకొని వాటిని ప్యాకింగ్, ఎగుమతి చేస్తున్న నిర్వాహకులు ఆహార భద్రత శాఖలో మా సామాజికేతర వర్గానికి సంబంధించిన అధికారిని ఉంది ఎవరు మమ్మల్ని ఏమీ చేయలేరు అన్నట్లు ఇష్టానుసారంగా సంచుల్లో దిగుమతి చేసుకొని సదరుసంచి లో ఖర్జూర పండు ఉన్నట్లుగానే చినిగిపోయి బొక్కలు పడి దుమ్ము, మట్టి ఖర్జూర పండుకు అంటుకుంటుంది. ఈ నిర్వహణ జరుగుతున్న షాపు నందు పరిశుభ్రత లేకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించుకున్న ప్రత్యక్షంగా చట్ట విరుద్ధంగా, ఆహార భద్రత శాఖ నిబంధనలను లెక్కచేయకుండా సదరు నిర్వాహకుడు వ్యవహరిస్తున్నారు. వీటిని పరిశీలించడానికి ఎవరైనా నిపుణులు వెళితే వారిని బయట అడ్డగించి ద్వారాలను మూసివేసి ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నారు. సదరు ఖర్జూర పండు షాపు నిర్వాహకుడు అనుమతులను వెంటనే రద్దుచేసి, శాఖపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.రోడ్డు మీదకు వచ్చిన ఆహార భద్రత శాఖ..!ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటా, రెండా ఆహార భద్రత శాఖ నిబంధనలలో కోకోల్లలో నిబంధనల అతిక్రమణలు నెలకొన్న నిమ్మకు నీరేత్తకుండా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఆహార నిర్వహణ కు సంబంధించి పాటించాల్సిన నిబంధనలను తుంగలోకి తొక్కి ప్రజలు అధికంగా తీసుకునే వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్, తదితర ఆహార భద్రత శాఖ పరిధిలో గల పదార్థాలను నిబంధనలు తూచా వ్యతిరేకంగా నిర్వాహకులు పాల్పడుతున్న అధికారులు మాత్రం చర్యలలో జాప్యం వహిస్తూ మామూళ్ల మత్తులో తేలుతున్నారు. ఆహార భద్రతా శాఖపై ఎన్నిఆరోపణలువచ్చినా,ఎన్నోనిర్లక్ష్యాలువహించినఅధికారులపై వేటువేయక పోవడమే వీటికి నిదర్శనమని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

## బ్రాహ్మణపల్లి సీపీఎం శాఖా కార్యదర్శిగా వెంకటేశ్



**పుట్టపర్తి ఏప్రిల్ 17 మనంన్యూస్** : పుట్టపర్తి మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లి సిపిఎం శాఖా కార్యదర్శిగా సాకే వెంకటేశ్ ఎన్నుకున్నట్లు సి పీ ఎం పార్టీ సభ్యులు ఈ యస్ వెంకటేశ్ , బ్యల్ల అంజీ తెలిపారు. ఈమేరకు వారు గురువారం గ్రామంలో 6 మందితో యాజిలరీ శాఖ సమావేశం నిర్వహించారు .ఈ అజలరీ శాఖలో ఉన్న మిగతా ఐదు మంది సభ్యులు సాకే వెంకటేష్‌ని ఎన్నుకోవడం జరిగింది, ఈ సమావేశం పార్టీ జిల్లా సభ్యులు ఈఎస్ వెంకటేష్ , పుట్టపర్తి మండలం పార్టీ కార్యదర్శి బాల అంజి సమావేశంలో యాజులరి శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాకే వెంకటేష్ మాట్లాడుతూ నన్ను నమ్మి శాఖ కార్యదర్శిగా ఎన్నిక చేసినందుకు సీపీఎం నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. సీపీఎం పార్టీ మరింత అభివృద్ధి కోసం కృష చేస్తానని ప్రస్తూతం వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేస్తానని తెలిపారు.

# వెస్ట్ కోడిపల్లిలో భూస్వామి వేధింపులు

- ల్యాండ్ సీలింగ్ భూమిని అప్పగించేందుకు 50 ఏళ్ల నుంచి శంకర్ గౌడ్ కుట్రలు
- భూమికోసం నిరుపేదల పోరాటం
- ఇద్దరు లబ్ధిదారుల్లో ఒకరి భూమి 2.5 ఎకరాలు తిరిగి శంకర్ గౌడ్ కుటుంబ సభ్యుల పేరిట రికార్డుల మార్పు
- మరొక లబ్ధిదారుడికి 4.96 ఎకరాలు దక్కకుండా అడ్డంకులు
- ఎస్సీ,ఎస్టీ గ్రీవెన్స్‌లో జిల్లా అధికారుల దృష్టికి సమస్య

**అనంతపురం అగ్రికల్చర్ ఏప్రిల్ 17 మనం న్యూస్** : బ్రహ్మసముద్రం మండలం వెస్ట్ కోడి పల్లి గ్రామంలో భూస్వామి స్వార్థానికి ల్యాండ్ సీలింగ్ లో భూములు పొందిన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రెవిన్యూ భవన్లో గురువారం నిర్వహించిన ఎస్సీ ఎస్టీ గ్రీవెన్స్ కి బాధితులు వచ్చి తమ గోడును కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులకు విన్నవించుకున్నారు. వెస్ట్ కోటిపల్లి గ్రామంలో ఆ గ్రామానికి చెందిన భూస్వామి నాగభూషణం గౌడ్ కి సంబంధించిన సర్వే నంబర్ 218-2బి లో 4.96 ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన నిరుపేద దళితుడు రామప్పకు ల్యాండ్ సీలింగ్ కింద ఇచ్చారు. రామప్ప తో పాటు అదే గ్రామానికి చెందిన మరొక కుటుంబానికి కూడా నాగభూషణం గౌడ్ మిగులు భూమి నుంచి 2.50 ఎకరాలు ల్యాండ్ సీలింగ్ కింద పంపిణీ చేసి చట్టం ప్రకారం రికార్డులు కూడా మార్చేసి డి పట్టా కింద కన్వర్షన్ చేశారు. అయితే భూస్వామి నాగభూషణం గౌడ్ తన భూమి ల్యాండ్ సీలింగ్ యాక్ట్ కింద పంపిణీ చేయడం ఇష్టం లేక భూమిని ఆ రెండు కుటుంబాలకు స్వాధీనం చేయలేదు. రామప్ప తో పాటు మరొక లబ్ధిదారుడికి ల్యాండ్ సీలింగ్ కింద భూమి పంపిణీ చేసినట్లు రికార్డుల్లో ఉన్నా, పొజిషన్లో మాత్రం నాగభూషణం గౌడ్ కుమారులు ఉన్నారు. ల్యాండ్ సీలింగ్ కింద ఇచ్చిన భూమిని రామప్ప కుమారుడు చిన్నమల్లప్ప తనకుఇవ్వాలని నాగభూషణం కుమారుడు శంకర్ గౌడ్ తో చట్టపరిధిలో పోరాడుతున్న, భూమి ఇవ్వడం ఇష్టం లేని శంకర్ గౌడ్ అనేక విధాలుగా ఆటంకాలు, అడ్డంకులు కలిగిస్తూ చివరికి ఈ



దళిత కుటుంబం పై దాడి చేశాడు. దళితులు, నిరుపేదల కోసం ప్రభుత్వాలు చట్టాలు ఎన్నో పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా, సమాజంలోని అత్యున్నత స్థాయిలో ఉన్న కొంత మంది భూస్వాములు తమ పెత్తందారి విధానాలతో గ్రామీణ ప్రాంతాల్లో అట్టడుగు వర్గాల వారిని తొక్కి పెడుతున్నారట అనడానికి నిదర్శనం వెస్ట్ కోడిపల్లిలో ల్యాండ్ సీలింగ్ లో పంపిణీ చేసిన 2.5 ఎకరాల భూమిని అనేకమైన వెసులు బాటులను ఉపయోగించుకొని నాగభూషణం గౌడ్ కుమారుడు శంకర్ గౌడ్ తన కుటుంబ సభ్యుల పేరు మీదకి మార్చడం నిదర్శనంగా నిలుస్తోంది. రామప్ప కుమారుడు చిన్న మల్లప్ప ప్రభుత్వ పరంగా తమకు ఇచ్చిన భూమిని తమకు ఇవ్వాలని నాగభూషణం గౌడ్ కుమారులు శంకర్ గౌడ్ తో పాటు మిగిలిన వారిని అడిగితే, భూస్వాములమైన మా పక్కన మీకు స్థానం కావాలా ? మీ కోసం కొంత వేరే దగ్గర దానం చేస్తాం అక్కడికి వెళ్ళండి అని హేళనగా మాట్లాడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ల్యాండ్ సీలింగ్ లో రికార్డుల ప్రకారం ఉన్న దగ్గరే తమకు భూములు ఇవ్వాలని పట్టు పట్టడంతో విషయాన్ని పక్కదారి పట్టించడంతోపాటు శంకర్ గౌడ్ న్యాయస్థానంలో ఓ.ఎస్ ఫైల్ చేసి దళితులమైన మాకు చెందాల్సిన భూమిచెందకుండా అడ్డుపడుతున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. 2.50 ఎకరాల భూమిని తిరిగి లాక్కున్న విధంగానే తమకు కూడా భూమి దక్కకుండా చేయాలని శంకర్ గౌడ్ కుట్ర చేస్తున్నాడన్నారు. 50 సంవత్సరాల క్రితం అమలుచేసిన ల్యాండ్ సీలింగ్ సంస్కరణలను శంకర్ గౌడ్ అమలు చేయకుండా దళితులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, దీనిపై జాతీయ ఎస్సీ కమిషన్ జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. భూస్వాములు ల్యాండ్ సీలింగ్ పేరిట తమ ఇళ్లలో పనిచేస్తున్న వారి పేరు మీద భూములను రాసి, భూస్వాములే అనుభవిస్తున్నాడని అనడానికి వెస్ట్ కోడి పల్లి గ్రామంలో శంకర్ గౌడ్ చిన్నమల్లప్ప ను పొలంలోకి రాకుండా అడ్డంకులు, ఆటంకాలు సృష్టించడం నిదర్శనం. 2.5 ఎకరాల భూమి తమ కుటుంబ సభ్యుల పేరు మీద మార్చుకోవడం ల్యాండ్ సీలింగ్ సంస్కరణలను ధిక్కరించడమేనని ఆర్.టి.ఐ యాక్టివిస్టులు కొంతమంది అభిప్రాయపడ్డారు. చిన్న మల్లప్ప ను ఇబ్బందులకు గురిచేస్తున్న శంకర్ గౌడ్ చర్యలను నేరపూరితమైన విషయంగా భావించి జాతీయ ఎస్సీ కమిషన్ శంకర్ గౌడ్ పై చర్యలు తీసుకోవాలని ఆర్.టి.ఐ యాక్టివిస్టులు కొంతమంది డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం చోటు చేసుకుంటున్న అనేక రకమైన రాజ్యాంగబద్ధ చర్యలతో భూమిని అప్పగించాల్సి వస్తుందనే దురుద్దేశంతో నాగభూషణం గౌడ్ కుమారులు శంకర్ గౌడ్ తో పాటు అతని సోదరులు ఉద్దేశపూర్వకంగా కోర్టులో కేసు వేయించారని చిన్న మల్లప్ప కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

# డీఆర్వో మాలోలపై చర్యలు తీసుకునే దాకా పోరాటం.. సాకే హరి



**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 15 మనం న్యూస్** : ఎస్సీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ సమావేశంలో పేకాట ఆడిన డీఆర్వో మలోలపై చర్యలు తీసుకునేదాకా పోరాటం ఆపేది లేదంటూ ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ రెవిన్యూ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక ఎస్సీ,ఎస్టీ గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను ఎస్సీ ఏక సభ్య కమిషన్ సమావేశంలో ఆన్లైన్ పేకాట ఆడిన డిఆర్ఓ మలోలపై నెలలు గడుస్తున్న చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం జరుగుతుందో తెలుపాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి కలెక్టర్ ను కోరారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ సీఎస్,సీసీఎల్ఏ సెక్రటరీలకు రిపోర్టు రాసి పంపమని ఏం జరిగిందన్న విషయం ఈ రోజే తెలుసుకొని వారి సూచనల మేరకు ముందుకు పోతామన్నారు.జనవరి 21న ఎస్సీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా, అనంతపురం, సత్యసాయి జిల్లాల కలెక్టర్లు జిల్లా ఎస్పీ ఉన్నత అధికారి స్థాయిలో వరుసలో కూర్చుని దళితుల సమస్యలపై దృష్టి పెట్టకుండా దర్జాగా తన సెల్ ఫోన్‌లో ఆన్ లైన్ రమ్మీ ఆడడం డీఆర్వో మాలోలకు తగదన్నారు. ఇది పూర్తిగా దళితుల మనోభావాలు దెబ్బ తీసిందన్నారు. అవమానియా సంఘటనపై త్వరలో అమరావతిలో ప్రభుత్వ సిఎస్, సీసీఎల్ఏ సెక్రటరీలతో పాటు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారిని కలుస్తామన్నారు.కార్యక్రమంలో ఫైట్ ఫర్ రైట్స్ కేపీ రాజు.నిరుద్యోగ పోరాట సమితి టిపి రామన్న. ఉరుముల సంఘం జిల్లా అధ్యక్షుడు రాము.జేఏసీ నాయకులు మర్దానప్ప, వెంకటేశు, నాగరాజు.మల్లేష్.సునీల్. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి పెన్షన్ భవనంలో సర్వే పల్లి రాధాకృష్ణన్ 50వ వర్ధంతి కార్యక్రమం

**గుత్తి రూరల్ ఏప్రిల్ 17 మనం న్యూస్** : అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో ఫుట్బాల్ గ్రౌండ్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షన ర్ల భవనంలో అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధా కృష్ణా 50వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదట సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్ర పటానికి అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు, జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రెడ్డి పూల మాలవేసి నివాళులర్పించారు. అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారు ప్రపంచ దేశాల మన్ననలు అందుకున్న గొప్ప తత్వ జ్ఞాన నిధి. విద్యా వేత్త వక్త వేదాంతి, మానవతావాది మహామేధావి .రాజా నీతిజ్ఞుడు ,నిరాడంబరుడు .నిరంతర సత్యాన్వేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ న్ .డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ న్ సెప్టెంబర్ 5 1888న మద్రాసు లో 40 మైళ్ళ దూరంలో తిరుత్తని లోని ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబం లో జన్మించారు.ఈయన రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చే పట్టి ,భారత




దేశపు అత్యంత క్లిష్ట కాలంలో (చైనా పాకిస్థాన్ తో యుద్ధం )ప్రధానులకు మార్గ నిర్దేశం చేశారు. ఈయన 86 సంవత్సరాల వయసులోనే ఇంటిలోనే మరణించారు అని అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రెడ్డి,షైక్షా వలి,చెన్నారెడ్డి, నారాయణ శెట్టి, దేవదాస్,నరసింహులు మొదలగు వారు పాల్గొన్నారు.